www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 263 బుధవారం, జూన్ 04, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## ఐపిఎల్ విజేత ఆర్‌సిబి

- ఐపీఎల్ ఫైనల్లో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం
- 18 వ సీజన్‌లో తీరిన బెంగళూరు కల
- ఫైనల్‌లో తడబడ్డ పంజాబ్
- ఆర్‌సీబీ ఖాతాలో తొలి టైటిల్
- రాణించిన బెంగళూరు బౌలర్లు
- తుది మెట్టుపై కింగ్స్ బోల్తా
- 18 ఏండ్ల కోహ్లీ నిరీక్షణ ఫలించిన వేళ

వివరాలు 2లో

# 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

● వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు ● వర్షాకాల సన్నద్ధతపై సిఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్,జూన్ 3: అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు

వివరాలు 2లో



## వరంల్‌లో కరోనా కలకలం

వరంగల్,జూన్ 3: వరంగల్ జిల్లాలో కరోనా కలకలం సృష్టిస్తోంది. వరంగల్‌లో ఓ ప్రైవేటు– ఆస్పత్రిలో ఆరుగురుకి కరోనా పాజిటివ్ వచ్చినట్లు– తెలుస్తోంది. తీవ్రమైన దగ్గు, జ్వరం, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగడంతో కరోనా నిర్ధారణ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చినట్లు– తెలుస్తోంది. దీంతో వరంగల్ ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని నెటిజన్లు కోరుతున్నారు. వరంగల్‌ను కం–టైన్‌మెంట్ జోన్ ప్రకటిస్తే బాగుంటుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

# ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

● ఆపరేషన్ సిందూర్‌కు అందుకే బ్రేక్ ● రాహుల్ గాంధీ విమర్శలు



భోపాల్, జూన్ 03 : ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ–ఆర్ఎస్ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని

వివరాలు 2లో



## రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్,జూన్ 3: తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న

వివరాలు 2లో

## రైతులకు రక్షణగా భూ భారతి చట్టం

- రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
- అత్యంత పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి



వివరాలు 2లో



## కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు


- నిరసనగా నేడు జాగృతి మహాధర్నా

/హైదరాబాద్,జూన్3: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. జూన్ 4న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహాధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్‌పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేసీఆర్‌కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో

వివరాలు 2లో

# అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

- వారికి బిఆర్ఎస్ అండగా నిలుస్తుంది
- అవసరమైన పక్షంలో న్యాయసహాయం కూడా అందిస్తాం
- అమెరికా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే
- మంచి మార్పు దివఘా విద్యార్థులు కృషి చేయాలి
- డాలస్ పర్యటనలో విద్యార్థులతో కెటిఆర్





హైదరాబాద్,జూన్3: అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యా ర్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితో పాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవు తుందన్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు– ఇక్కడి పరిస్థితులను

వివరాలు 2లో

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

- దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,జూన్ 3: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో

వివరాలు 2లో

## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

- పలు కీలక అంశలపై చర్చించే అవకాశం



హైదరాబాద్,జూన్3: తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశా లపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది.

వివరాలు 2లో



# ఐపిఎల్ విజేత ఆర్‌సిబి

- ఐపీఎల్ ఫైనల్లో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం
-18 వ సీజన్‌లో తీరిన బెంగళూరు కల
- ఫైనల్‌లో తడబడ్డ పంజాబ్
- ఆర్‌సీబీ ఖాతాలో తొలి టైటిల్
- రాణించిన బెంగళూరు బౌలర్లు
-తుది మెట్టుపై కింగ్స్ బోల్తా
- 18 ఏండ్ల కోహ్లీ నిరీక్షణ ఫలించిన వేళ

ఐపీఎల్ ట్రోఫీ కోసం 18 ఏండ్లుగా వేచి చూస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కల ఎట్టకేలకు నెరవేరింది. రెండు నెలల పాటు పదిజట్లతో సాగిన ధనాధన్ సమరంలో ఒక్కో మెట్టు అధిగమిస్తూ, ఎదురైన సవాళ్లను దాటుకుంటూ ఫైనల్ చేరిన ఆర్‌సీబీ.. 18వ సీజన్‌లో తమ టైటిల్ కలను నెరవేర్చుకుంది. ఐపీఎల్‌లో ప్రతి సీజన్ ఆరంభానికి ముందు 'ఈ సాలా కప్ నమ్దే' అంటూ హంగామా చేసే అభిమానుల ఆశలను నెరవేర్చుతూ టైటిల్‌ను తొలిసారి ముద్దాడింది. సీజన్ ఆసాంతం దుమ్మురేపిన పంజాబ్ కింగ్స్‌కు మరోసారి ఆఖరి మెట్టుపై నిరాశ తప్పలేదు. బంతితో పాటు బ్యాట్‌తోనూ విఫలమైన ఆ జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

# ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు- లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీ-వల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

# రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తా యని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్త గూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారా బాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాలి వర్షాలు కురిశాయి.

# కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నే పథ్యంలో ఈ మహాధర్నా ప్రాధాన్యత సంత రించుకుంది. ప్ర భుత్వ వ్యవస్థలను దుర్వి నియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది. అధికార సంస్థల నిర్ణయాలను ప్రశ్నించే స్థాయిలో ఇది కీలక కార్యక్రమంగా మారనుంది.

# 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

(మొదటి పేజీ తరువాయి)

ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్‌ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్‌ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

- రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
- అత్యంతం పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి



/ఖమ్మం,జూన్3: రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ-సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమా ర్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభి స్తుందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళు తున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతా యని ఆయన అన్నారు. భూ సమస్యలన్నింటికీ భూ భారతి శాశ్వత పరిష్కారమని అన్నారు. అసాధ్యమైన వ్యవస్థలను సరిదిద్దు కుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలకుల హాయాంలో ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చక్కది ద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

# అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికా లోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూని వర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్య్రం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశరలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

# రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు- వంటి అంశాలు చర్చకు రానున్నాయి.

# ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాల లోనే మెరుగైన విద్య

**లక్ష్మీదేవి పేటలో పదవ తరగతి వంద శాతం ఉత్తీర్ణత**
**వెంకటాపూర్ ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూడు వీరేష్**



**ములుగు ప్రతినిధి జూన్ 03(పీపుల్స్ న్యూస్):** వెంకటాపూర్:ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాల లోనే మెరుగైన విద్య అందిస్తున్నారని ఎస్సీ సెల్ వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూడు వీరేష్ అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలో తన విద్యార్థులను చేర్పించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని పేర్కొన్నారు. నా కూతురు లక్ష్మీదేవి పేట ప్రభుత్వ పాఠశాలల్లో చదివిని పదో తరగతిలో మండలంలో రెండో ర్యాంకు సాధించిది అన్నారు.ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు టాప్ ర్యాంక్ లో నిలిచారని అన్నారు.లక్ష్మీదేవిపేట పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, సంవత్సరం నుండి విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ వారికి ఉత్తమ బోధన అందిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూని ఫామ్, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ప్రభుత్వం అందజేస్తుందని వారు పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# “వరంగల్‌లో కరోనా కేసుల కలకలం



**వరంగల్ జూన్ 03( పీపుల్స్ న్యూస్ ):** వరంగల్ జిల్లాలో కరోనా కేసులు కలకలం రేపుతున్నాయి. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరుగురికి కరోనా పాజిటివ్ వచ్చినట్లుగా తెలుస్తోంది. తీవ్రమైన దగ్గు, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కరోనా టెస్టులు నిర్వహించగా కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లుగా తెలుస్తోంది. తాజా పరిణామంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అలర్ట్ అయింది. దేశ వ్యాప్తంగా భారీగా కేసులు నమోదవుతున్న విషయం తెలిసిందే. తెలంగాణలోనూ కేసుల సంఖ్య పెరుగుతోంది.తాజాగా వరంగల్‌లో ఒకే సారి ఆరు వరకు కేసులు నమోదైనట్లుగా తెలుస్తుండగా జనంలో భయాందోళన రేకెత్తుతోంది.”

# బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో

**తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు పూలమాల వేసి నివాళులు అర్పించిన**
**బిసి ఎస్సి ఎస్టి జేఏసీ కన్వీనర్ కొత్తూరు రవీందర్**



**భూపాల పల్లి జూన్ 03( పీపుల్స్ న్యూస్):** మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన యుద్ధంలో రెడ్డి రావులకు అమృత అధికారం వస్తే బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు విషాంధకారం లభించింది ఈ అశుభ సందర్భంలో తెలంగాణ అమరవీరుల స్థూపాలపై “తెలంగాణలో బలైపోయిన అమరవీరులంతా బీసీ ఎస్సీ ఎస్టీ” లు– “అధికారంలోకి వచ్చిందంట అగ్రకుల దొరలు” అనే రెండు లైన్లు అని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అమరవీరుల స్తూపం వద్ద రాయడం జరిగిందన్నారు ఇప్పటికైనా బీసీ ఎస్సీ ఎస్టీ సమాజం మేల్కొని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీలో అంతర్భాగమై 93 శాతం ఉండేటువంటి బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాన్ని సాధించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాసగాని దేవేందర్ గౌడ్ ,హాబీబ్ పాషా కండే రవి, పుల్ల అశోక్, పర్ల పెల్లి కుమార్ ,నేరెళ్ల రమేష్ కోరళ్ళ శ్యామ్,రవీందర్ బోయిని ప్రసాద్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# తల్లితో అక్రమ సంబంధం..కూతురిపై అత్యాచారం

**-దగ్గరుండి ప్రియుడికి సహకరించిన తల్లి**
**-నిలదీసిన గ్రామస్తులపై కత్తులతో దాడి చేసేందుకు యత్నం**
**-పోలీసులకు సమాచారం అందించిన గ్రామస్తులు**
**-నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం?**





**మొగుళ్ళ పల్లి జూన్ 03 (పీపుల్స్ న్యూస్):** తల్లితో అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తి తన కూతురిపై కన్నేశాడు. దీంతో ప్రియుడి కోరికను తీర్చేందుకు ప్రియురాలు తన కూతురిని బలి చేసిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమట్ల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల సమాచారం మేరకు మేదరమట్ల గ్రామానికి చెందిన కొడారి సదానందంకు టేకుమట్ల మండలంలోని అంకుశాపురం గ్రామానికి చెందిన రాధతో గత 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరి అన్యోన్యమైన దాంపత్య జీవితంలో ఇద్దరు కుమార్తెలకు జన్మనిచ్చారు. కాగా గత 5 సంవత్సరాల క్రితం కొడారి సదానందం మొగుళ్లపల్లి మండలంలోని అంకుశాపురం గ్రామంలో బైక్ పై నుండి వెళుతూ కింద జారి పడటంతో తీవ్ర గాయాల పాలైన ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. భర్త చనిపోయాక కొడారి రాధ కూలి పనులు చేసుకుంటూ తన చిన్న కుమార్తెతో మేదరమట్ల గ్రామంలో జీవనాన్ని కొనసాగిస్తూ.. పెద్ద కుమార్తెను తన తల్లి గారి ఇంటి వద్ద ఉంచిందని, ఈ క్రమంలో మేదరమట్ల గ్రామానికి చెందిన కొడారి కుమార్ భార్య గత ఎనిమిది సంవత్సరాల క్రితం చనిపోవడంతో..ఒంటరిగా ఉన్న కుమార్ కొడారి రాధపై కన్నేశాడు. ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకున్న కుమార్ ఆమె చిన్న కుమార్తె పై కన్నేశాడు. దీంతో ప్రియుడి కోరికను ఎలాగైనా తీర్చాలని, కన్న కూతురిని ప్రియుడి దగ్గరకు పంపిస్తే..ఆ మైనర్ బాలిక ఒప్పుకోకపోవడంతో..ఆ అమ్మాయి కాళ్ళను తాళ్లతో మంచానికి కట్టివేసి..ఆ అమ్మాయి వెంట్రుకలను బలవంతంగా తన తల్లి గట్టిగా వెనక్కి లాగి.. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ అమ్మాయిని తన ప్రియుడు బలవంతంగా రేప్ చేస్తూ.. ఇష్టమొచ్చినట్లుగా ఆ అమ్మాయిని ఎక్కడపడితే అక్కడ కొరుకుతూ..నరకయాతనను చూపిస్తూ. .అత్యాచారం చేసి..విపరీతంగా కొట్టి..గత వారం రోజుల క్రితం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయారు.సోమవారం రాత్రి తిరిగి ఇంటికి వచ్చారనిఈ విషయం ఆ నోటా ఈ నోటా బయటకు పొక్కడంతో..గ్రామస్తులంతా వారిని నిలదీయగా..గ్రామస్తులపై కత్తులతో దాడి చేసేందుకు వారు యత్నిస్తుండగా..గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారని, దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం రేప్ కాబడిన ఆ మైనర్ బాలిక చావు బతుకుల మధ్య కొట్టుమిట్టులాడుతుందని గ్రామస్తులు మీడియాకు సమాచారం అందించారు.కన్న తల్లే కన్న కూతురిని కామాంధుడికి బలిచ్చేందుకు సిద్ధమైన ఈ సంఘటన ప్రతి ఒక్కరిని కలచివేస్తుంది. పోలీస్ అధికారులు ఈ ఘటనపై ఇంక్వైర్ చేసి నింది తులను కఠినంగా శిక్షించాలని,ఆ బాలికకు మంచి వైద్యం అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్లాస్టిక్ ను అరికడదాం..ప్రకృతిని రక్షిద్దాం

**జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా**
**ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం.**
**అటవీశాఖ రెంజర్ అబ్దుల్ రెహమాన్.**

**ములుగు ప్రతినిధి జూన్ 03 (పీపుల్స్ న్యూస్):** అడవిలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి, ప్లాస్టిక్ వ్యర్థాలను, అడవిలో విసిరి వేయకుండా చూడాలని, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్లాస్టిక్ సంచులు, బాటిళ్లు మరియు ఇతర ప్లాస్టిక్ వస్తువులను, పునర్వినియోగం చేయాలి,లేదా పారవేయాలి కానీ,అడవిలో ప్లాస్టిక్ పడవేయ వద్దని, పర్యావరణానికి, మరియు వన్యప్రాణులకు, హానికరంగా మారుతున్నాయని,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్లాస్టిక్ సంచుల బదులు వస్త్ర సంచులు పునర్వినియోగ బాటిళ్లు ఉపయోగించాలని,ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యేక కంటైనర్లలో వేరు చేసి పారి వేయాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి ఉపయోగించగలిగే విధంగా రీసైకిల్ చేయాలని, అడవిలో ప్లాస్టిక్ వ్యర్థాలను విసిరి వేయ వద్దని సూచించారు.మేడారం,తాడ్వాయి,ఏటూరునాగారం అభయారణ్యంలో,ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని క్రమేపి తగ్గించడంపై,





అటవీశాఖ అడుగులు వేస్తుందని, ఇప్పటికే ఈ ప్రాంతాన్ని ప్లాస్టిక్ ఫ్రీ జోన్గా ప్రకటిస్తూ, పలు రకాల పర్యావరణ కార్యక్రమాలను చేపడుతుంది. ప్లాస్టిక్ నిషేధించేందుకు కఠిన నిబంధనలు, అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్లు,బీట్ ఆఫీసర్లు,బేస్ క్యాంప్ పాల్గొన్నారు.

# గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కు ఉత్తమ సేవా పురస్కారం

**సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్యాలంట్రీ అవార్డును**
**అందుకోనున్న ఎస్సై కృష్ణ ప్రసాద్ గౌడ్.**

**ములుగు ప్రతినిధి జూన్ 03( పీపుల్స్ న్యూస్):** ప్రపంచమంతా నిద్రలో ఉంటే తాను మాత్రం మేలుకొని శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాసే వాడే పోలీస్.ఎండనక వాననకా..రేయనక పగలనకా.. కుటుంబంతో కలిసి పండగ పబ్బాలను కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి మరణించే వరకు కూడా నిత్యం సేవ చేసేవాడే పోలీస్. 24 గంటలు ఉద్యోగం చేసేది ఒక్క పోలీస్ ఉద్యోగమే..పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం.ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే.. ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకువచ్చేది పోలీసు.అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు.!!సంపన్నుడు మొదలు.. సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరు ప్రతి అవసరానికి సాయం కోరేది పోలీసులనే..దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడేవారు సైనిక జవానులైతే..అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి వారి భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు మాత్రమే..!! శాంతి భద్రతలను అదుపులో పెట్టడంనేరాలను నియంత్రించడం పోలీస్ కింకర్తవ్యం.!!ఈ కోవలోనే హనుమకొండ జిల్లా అంబాల గ్రామానికి చెందిన గుర్రం సుదర్శన్ గౌడ్ భాగ్యలక్ష్మి పుణ్య దంపతుల ద్వితీయ తనయుడు గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ పోలీస్ కావాలనే మక్కువతో ఎస్సై ఉద్యోగాన్ని సాధించి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పోలీస్ స్టేషన్లో ప్రొబెషనరి ఎస్ఐగా విధులు నిర్వహించి, ములుగు జిల్లా వాజేడులో ఎస్సైగా మొదటి పోస్టింగ్ తీసుకొని మూడు సంవత్సరాలు విధులు నిర్వహించి, అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండలో రెండు సంవత్సరాలు ఎస్సైగా విధులు నిర్వహించి, తదుపరి చిట్యాలలో ఎస్సైగా రెండు సంవత్సరాలు విధులు నిర్వహించి, మళ్లీ ములుగు జిల్లా ఏటూరునాగారంలో విధులు నిర్వహించి, ప్రస్తుతం పెరూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ, ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్న గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయనకు గ్యాలంట్రీ అవార్డును అందివ్వనున్నారు. నీతి నిజాయితీకి మారుపేరు యంగ్ అండ్ డైనమిక్ పోలీస్ ఆఫీసర్ గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కు ఉత్తమ సేవ పురస్కారం రావడం పట్ల ఆయన స్వగ్రామం అంబాల గ్రామంలోనే కాకుండా.. ఎస్ఐగా విధులు



నిర్వహించిన వివిధ మండలాల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి, కీలక బాధ్యతలు పొంది, పోలీస్ శాఖకు ఇంకా మంచి పేరు తీసుకురావాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు

# మేడారం మహా జాతర శాశ్వత పనులు చేపట్టాలి

**అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.**
**భారీ వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి.**
**సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలి.**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు ప్రతినిధి జూన్ 03 (పీపుల్స్ న్యూస్):** వచ్చే సంవత్సరం (2026)లో జరగనున్న మేడారం మహాజాతను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.జిల్లా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రాబోతున్నందున ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలని,జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రానున్న మేడారం మహా జాతరను, భారీ వర్షాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఐటిడిఏ పిఒ చిత్ర మిశ్రా, డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జిల్లా అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో జరిగిన మహా మేడారం జాతర సందర్భంగా పనిచేసిన జిల్లా అధికారులు నేటికీ జిల్లా అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 33 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రానున్న రోజులలో జాతరలో శ్వాశత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు.ముఖ్యంగా జాతర సమయంలో మేడారంలోని పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయాలని తెలిపారు. పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం మంచినీటిని సరఫరా చేయాలని, గద్దెల ప్రాంతంలో భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, భక్తులు సులభతరంగా దర్శనాలు ముగించుకునే విధంగా క్యూ లైన్లు, వాటి పై షెడ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే ఉన్న కారణంగా గ్రామాలలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీరు ప్రవహించే



కాలువల లోని గుర్రపు డెక్క మొక్కలను తొలగించాలని తెలిపారు. గత వర్షాకాలంలో జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రాణాలతో సిద్ధం చేసుకుని పలు చర్యలు తీసుకోవడంతో ఏలాంటి ప్రాణాలు నష్టం జరగలేదని అన్నారు. జిల్లా కేంద్రం నుండి ఏటూరునాగారం వరకు గల జాతీయ రహదారి ఇరువైపుల గల చెట్లను అటవీ శాఖ, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షించాలని, అందులో బలహీనమైన చెట్లను గుర్తించి వాటిని తొలగించాలని సూచించారు. జిల్లాలోని లోతట్టు గ్రామాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా ఏర్పడే వరద ప్రభావంతో రహదారులు దెబ్బతినకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, పూరిత పరిస్థితులలో ప్రజలకు త్రాగునీరు, ఆహారం పంపిణీపై దృష్టి సారించాలని తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. మండల అధికారులు సమన్వయంతో పని చేయాలని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. వర్షాకాలంలో ఏర్పడే ఆకస్మిక వరదలకు రక్షణ చర్యలు చేపట్టాలని, వరద ప్రభావిత రహదారులు, వంతెనల రక్షణకు ప్రత్యేక కార్యచరణ తయారు చేయాలని ఆదేశించారు.ఏదైనా సమస్య ఉంటే అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని, లైవ్ జాకెట్స్, చిన్న పడవలు, తాళ్లు, కటింగ్ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.గతంలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని కటాఫ్ గ్రామాలను గుర్తించి ప్రజలను అవసరం మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని,3 నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని కటాఫ్ గ్రామాలు, హాబిటేషన్ లలో ప్రభావిత ప్రాంతాలను గుర్తించి పూర్తి వివరాలు, తీసుకునే చర్యలపై నివేదిక రూపొందించి ఈ నెల 30వ తేదీలోగా అందించాలని తెలిపారు. పశువుల రక్షణపై దృష్టి సారించడంతో పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.వాగుల సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలకు అప్రమత్తత చర్యలపై అవగాహన కల్పించాలని, రెవెన్యూ, పోలీస్, పంచాయితీ శాఖల అధికారులు టీం గా పని చేయాలని, గ్రామాలలో శిథిలావస్థలో ఉండి కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించాలని, గ్రామానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రభావిత హాబిటేషన్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలలోని పాఠశాలలు, రైతు వేదికలకు తరలించాలని,త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించాలని, క్లోరినేషన్, బ్లీచింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని తెలిపారు. గోదావరి, జంపన్న వాగు వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూముందస్తు ఏర్పాట్లపై అందరిని అప్రమత్తం చేయాలని తెలిపారు. రెస్క్యూ బృందాన్ని సిద్ధం చేయాలని, ఎవరు చేపలు పట్టకుండా అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలోని మండలాలలో 3 నెలలకు సరిపడా సరుకులు తీసుకోవాలని, ఏజెన్సీ ఏరియాలలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.జూన్, జులై, ఆగస్టు నెలలో చౌక ధరల దుకాణాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రోడ్లు రహదారులు, వంతెనల మరమ్మత్తులపై చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో భారీ వర్షాలతో పంట నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరద ప్రవాహాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజల రక్షణ దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలని, అన్ని శాఖల అధికారులతో గ్రూపు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తప్పుడు సమాచారాలు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ భరోసా ఇవ్వాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య సేవలు అందించాలని,ఓ ఆర్ ఎస్,యాంటీబయోటిక్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా విధులలో బదిలీల ప్రణాళిక తయారుచేసి అందించాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు ఫాగింగ్ మిషన్లు ఏర్పాటు చేసుకోవాలని, టెస్టింగ్ కిట్స్ సమకూర్చుకోవాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజల రక్షణ కోసం బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో జిల్లాలో ఏర్పడే ప్రకృతి వైపరీత్యాల పరిస్థితులలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేసి ప్రజలకు భరోసా అందించాలని తెలిపారు.భారీ వర్షాలను, మేడారం మహా జాతర జిల్లా యంత్రాంగం సవాల్ గా స్వీకరించి అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, మేడారం పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరావుపేట మండల పరిధిలో వ్యవసాయ విత్తన షాపులపై తనిఖీ

**వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి**

**ములుగు ప్రతినిధి జూన్ 03( పీపుల్స్ న్యూస్):** కలెక్టర్ ఆదేశానుసారము వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా గోవిందరావుపేట మండలంలోని పసర చల్వాయి గోవిందరావుపేట గ్రామాల్లో విత్తన విక్రయం చేస్తున్నటువంటి షాపులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోవిందరావుపేట మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు కంపల్సరీ ఆతీకృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన పిమట రసీదు తీసుకొని అట్టి రసీదుని పంట కాల మొత్తం కూడా భద్రపరుచుకోవాలని అదేవిధంగా విత్తన విక్రయ షాపు యజమానులు



కంపల్సరీ బిల్స్ ఇవ్వాలని ఆ బిల్లుపై ప్లాట్ నెంబర్ ఎక్స్పైరీ డేట్ మెన్షన్ చేసి సంతకం చేసి ఇవ్వవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఇట్టి తనిఖీలలో టాస్క్ఫోర్స్ సిఐ రమేష్,



గోవిందరావుపేట ఎస్సై కమలాకర్ గోవిందరావుపేట మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులు

**- తహసిల్దార్ జాలీ సునీత**



**మొగుళ్ళ పల్లి జూన్03 (పీపుల్స్ న్యూస్):** భూ సమస్యల సత్వర పరిష్కారం కోసమే గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు మొగుళ్లపల్లి తహసిల్దార్ జాలీ సునీత తెలిపారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఆకినపల్లి పోతుగల్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తహసిల్దార్ సునీత రైతుల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించి..రిజిస్టర్ లో నమోదు చేశారన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ జరిపి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. ఈనెల 3 నుండి 20 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, ప్రజలు రెవెన్యూ సదస్సులలో పాల్గొని తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. అలాగే నేడు గురువారం మండలంలోని రంగాపురం అంకుషాపురం గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని భూములకు సంబంధించి ఎటువంటి సమస్య ఉన్న వారు వారి దగ్గర ఉన్న ఆధారాలతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తహసీల్దార్ జాలీ సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ రంగా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ రామకృష్ణ రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# బిజెపి మొగుళ్ళపల్లి మండల కమిటీ ఎన్నిక

**-బిజెపి మండల ప్రధాన కార్యదర్శులుగా..బండారి శ్రీనివాస్, అరికాంతపు కృష్ణారెడ్డిల నియామకం**



**మొగుళ్ళ పల్లి జూన్ 03 (పీపుల్స్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి-సత్యపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డిల ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల బిజెపి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి ప్రకటించాడు. భాజపా మొగుళ్ళపల్లి మండల ఉపాధ్యక్షులుగా బల్గూరి కిషన్ రావు, రాస బిక్షపతి, తెప్ప రాజు, అన్నం రజిత-శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులుగా మండల కేంద్రానికి చెందిన బండారి శ్రీనివాస్, అరికాంతపు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శులుగా పులి భాస్కర్ రెడ్డి, వైనాల ప్రియాంక-శివకుమార్, ఎలిగేటి తిరుపతి, కక్కెర్ల వీరన్న, మండల కోశాధికారిగా వంగ రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వేణుగోపాల్ రెడ్డి ప్రకటించాడు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బిజెపి మండల కార్యవర్గానికి సహకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చదువు రామచంద్రారెడ్డి, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి యాదవ్, మాజీ జడ్పిటిసి కుమ్మరి లచ్చమ్మ-సారయ్య, బిజెపి దళిత మోర్చ మాజీ జిల్లా అధ్యక్షుడు బండారి రవీందర్, వేములపల్లి మాజీ ఎంపీటీసీ గాజుల రజిత-మల్లయ్య, పర్లపల్లి ఎంపీటీసీ దొంగల రాజయ్యలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లలలో ఆవకతోకలు

**హనుమకొండ జిల్లా దళిత హక్కుల పోరాటసమితి ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా**



**ములుగు ప్రతినిధి జూన్ 03( పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా వెంకటపూర్ మండలం పాపయ్య పల్లి నర్సింగాపూర్ (పోలంపల్లి) ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకాతోకల పై సమగ్ర విచారణ జరిపి అర్హులైన వారికీ కేటాయించాలి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో లబ్ధిపొందిన వారికి మళ్ళీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్దిచేకూర్చడం జరుపుతుంది గ్రామం లో ఇందిరమ్మ గ్రామ కమిటీ వారికి అర్హులైన వారికీ ఇంతకు ముందు ఇండ్లు కట్టుకున్నవారికి ఇవ్వడం జరుగుతుంది దీని పై సమగ్ర విచారణ జరిపి అర్హులైన వారికి ఇండ్లు కేటాయించాలని సంబంధించిన అధికారులను కోరడం జరుగుతుంది ఒక వేల పై వారి పై చర్య తీసుకోని యెడల దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఉద్యమం ఉద్రుతం గా ఉంటుంది అని డిమాండ్ చేయడం జరిగింది

# పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

**అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్**



**అడ్డగుట్ట , జూన్ 03, (పీపుల్స్ న్యూస్ ) :** పరిసరాల పరిశుభ్రతే లక్ష్యమని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. అడ్డగుట్టలో శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ , జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుభాష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం అడ్డగుట్టలో మూడు రోజుల పాటు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. పరిసరాల పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాని శ్రీనివాస్, మోహన్,శ్రీశైలం,కుమార్ శానిటేషన్,ఈఈ వెంకటేష్, రాంకీ ఏఈ దశరథ్, సిబ్బంది, ఎస్ఎఫ్ఏ లు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ ఎక్కడ..?

**-బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్**



**భూపాల పల్లి జూన్ 03 (పీపుల్స్ న్యూస్):** రాష్ట్రంలో కార్పొరేట్ స్కూళు 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ముసుగులో ఫీజుల మోత మోగిస్తున్నాయని, కొన్ని స్కూళ్లల్లోనైతే అప్పుడే అడ్మిషన్లు అయిపోయినట్లు పూర్తయినట్లు చెబుతున్నారని, తమ పిల్లలకు ఇంగ్లిష్ మీడియం చదువులు చెప్పించాలనే ఉద్దేశంతో అడ్మిషన్ల కోసం ప్రైవేట్ స్కూళ్లకు వెళ్తున్న తల్లిదండ్రులు అక్కడి ఫీజులు చూసి వాటిని కట్టడం తమ వల్ల కాదని నిరాశతో వెనుదిరిగి వస్తున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఎన్ని జీఓలు, ఎన్ని నిబంధనలు రూపొందించిన తమ రూల్ తమదే అనేలా కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్ ప్రవర్తిస్తున్నాయని, కొన్ని స్కూళ్లయితే ఒకేసారీ మొత్తం అడ్మిషన్ ఫీజు, పాఠశాల ఫీజు కట్టాలనే నిబంధనలను అమలు చేస్తున్నాయన్నారు. లేదంటే అడ్మిషన్లు ఇవ్వమంటూ విద్యార్థుల తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేస్తున్నాయని, రాష్ట్రంలోని కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్ లలో టెస్టులు పెట్టి మేనేజ్మెంట్ నిర్ణయించిన మార్కులు వస్తేనే సీట్లు ఇస్తున్నాయన్నారు. లేదంటే అడ్మిషన్ లేనట్టేనని, టెస్టు రాసేందుకు అడ్మిషన్లు కొన్ని కార్పొరేట్ స్కూళ్లు ఆన్లైన్ లో దరఖాస్తులు తీసుకుంటుండగా, కొన్ని నేరుగా స్కూళ్లలో ఫారాలు ఇస్తున్నాయని, దీనికి ఒక్కో స్కూల్లో రూ.1000 నుంచి రూ.5000 వరకు వసూలు చేస్తున్నాయన్నారు. సీటు వచ్చినా? రాకపోయినా? ఈ డబ్బులు తిరిగి ఇవ్వరన్నారు.

**ప్రభుత్వ నియంత్రణ ఎక్కడ.?**

ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లల్లో ఫీజుల నియంత్రణ చేస్తామని ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కనిపిస్తోందన్నారు. నేడు తెలంగాణలో కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లు మండల స్థాయి వరకు విస్తరించి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తుంటే, ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. పేద, మధ్య తరగతి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు జలగలా పట్టి వారి రక్తాన్ని పీలుస్తున్నారన్నారు.

**తిరుపతిరావు కమిటీ రిపోర్టు ఏమైంది?**

ప్రభుత్వం ఫీజుల నియంత్రణ కోసం 2017లో ప్రొఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో కమిటీ వేసిందని, ఏడాదికి 10శాతం ఫీజులు పెంచుకోవాలని ఆ కమిటీ సిఫార్సులు కూడా చేసిందని, అయితే ఆ కమిటీ నివేదికను ఇప్పటికీ ప్రభుత్వ పరిశీలనలో మాత్రమే ఉందని, కానీ అమలుకు నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు నియంత్రణ కమిటీ వేస్తామని చెప్పిందని, ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం..ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లు మొత్తం సీట్లలో 25శాతం పేద పిల్లలకు ఇవ్వాలి. కానీ రాష్ట్రంలోని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ విద్యాహక్కు చట్టాన్ని పట్టించుకోకుండా డొనేషన్, అడ్మిషన్ ఫీజుల పేరుతో నోట్ బుక్ ల పేరుతో యూనిఫాంల పేరుతో కొన్ని లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయన్నారు.

**అధికారుల పర్యవేక్షణ లేదు..?**

రాష్ట్రంలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కనిపించడంలేదని, అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని, నిబంధనలు అతిక్రమిస్తున్నా తమకేమీ పట్టనట్టుగా రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు ఉంటున్నారన్నారు. యూనిఫామ్స్, బుక్స్, నోట్ పుస్తకాలకు ఇష్టం వచ్చినట్లు బిల్లులు వసూలు చేస్తున్నారని, ఇవన్నీ తమ వద్దే కొనాలని హుకుంజారీ చేస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా వరకు కార్పొరేట్ స్కూళ్లు ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్య పుస్తకాలను కాకుండా వారు రూపొందించిన పాఠ్యపుస్తకాల ద్వారా బోధన చేస్తున్నారని, వాటిని తమ పాఠశాలల్లోనే కొనాలని చెప్పి ఫీజులకు, పుస్తకాలకు లింకు పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకొని ఈ విద్యా సంవత్సరం 2025-26 నుంచి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని గుర్రపు నాగరాజ్ గౌడ్ కోరుతున్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణ

## ప్రాణాలను రక్షించే గొప్ప అవకాశం






**ములుగు ప్రతినిధి జూన్ 03( పీపుల్స్ న్యూస్):** గత కొన్ని ఏండ్లు గా 25 సార్లు రక్తదానం చేస్తూ అందరి మన్నలు పొందుతూ.ఆపద సమయంలో ఎవరికి అయిన అత్య అవసరంగా రక్తం అవసరం పడితే నేను ఉన్నానంటూ ముందుకు వచ్చి రక్త దనం చేస్తూ ప్రాణాదత గా నిలుస్తూన్న మన ఏటూరు నాగారం ముద్దు బిడ్డ ఉన్నత విద్యావంతుడు. సామాజిక కార్యకర్త.సీనియర్ పాత్రికేయులు. గంపల శివకుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు. కృతజ్ఞతలు తెలియజేస్తూ. రక్తదానం చేయడంవల్ల కలిగే ప్రయోజనాలను .ఆత్మ సంతృప్తి. ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా ప్రాణాలు రక్షించే గొప్ప అవకాశం కూడా రక్తదాతలకు కలుగుతుంది అన్నారు. అత్య అవసరంగా రక్తం అవసరం ఉంది అంటూ మిత్రులు సమాచారం తెలుపడం తో వరంగల్ ఆసుపత్రికి వెళ్లి రక్తం దనం చేయడం జరిగింది.రక్తదానం (బ్లడ్ డొనేషన్) చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయి. ఇవి శారీరక, మానసిక, సమాజం పరంగా లభించే లాభాలను కలిగి ఉంటాయి. ముఖ్యమైన ఉపయోగాలుఆరోగ్య పరంగా ఉపయోగాలు హృదయ ఆరోగ్యం మెరుగవుతుందిరక్తంలో ఐరన్ స్థాయిలు సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయిక్యాన్సర్ ముప్పు తగ్గే అవకాశంఅధిక ఐరన్ స్థాయిలు కొన్ని క్యాన్సర్ రకాల ముప్పును పెంచతాయి. రక్తదానం ద్వారా ఇవి తగ్గుతాయికొత్త రక్త కణాలు ఉత్పత్తి అవుతాయిరక్తదానం చేసిన తరువాత, శరీరం కొత్త రక్త కణాలను తయారుచేస్తుంది. ఇది శరీరాన్ని శక్తివంతంగా ఉంచుతుందిక్యాలొరీలు తగ్గడంఒక్కసారి రక్తదానం చేస్తే సుమారు 650-700 క్యాలొరీలు ఖర్చవుతాయిమానసిక ఉపయోగాలుసంతృప్తి భావనమన రక్తం ద్వారా ఎవరి ప్రాణాలు దక్కితే, మనకు ఒక మంచి పనిచేసిన భావన కలుగుతుంది సహాయ భావన పెరుగుతుంది సమాజాన్ని ఏదో విధంగా మేలు చేస్తున్నామన్న భావన మానసిక స్థైర్యాన్ని ఇస్తుంది సమాజానికి ఉపయోగాలు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ రక్తం అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులు, యాక్సిడెంట్ బాధితులు, శస్త్రచికిత్స పొందేవాళ్లు మొదలైన వారికి ఎంతో అవసరం రక్త భద్రత పెరుగుతుంది నిరంతర రక్తదాతల వల్ల రక్త బ్యాంకుల్లో అందుబాటులో రక్తం ఉంటుంది ఆపద సమయంలో అందరికీ ఉపయోగపడే సహాయం రక్తదానం చేయడం అనేది ఒక మహత్తరమైన పని. ఇది మన ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా, ప్రాణాలను రక్షించే గొప్ప అవకాశం ఉంది

# భవన నిర్మాణాన్ని సంవత్సరంలో పూర్తి చేయాలి














**హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్.**

**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, జూన్ 03, (పీపుల్స్ న్యూస్ )** భవన నిర్మాణాన్ని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా సుమారు 1 సంవత్సరంలో పూర్తి చేయాలని నిర్ణయించినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ పేర్కొన్నారు. ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాన్ని గోషామహల్ పోలీస్ స్టేడియం ప్రాంగణంలో నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హార్స్ గ్రౌండ్ , గుర్రపు శాలను తాత్కాలికంగా గోషామహల్ పోలీస్ స్టేడియంలోని ఖాళీ స్థలంలోకి తరలించామని చెప్పారు. నేటితో తమ శాఖకు చెందిన అన్ని విభాగాలను తరలించి, వైద్య శాఖకు అప్పగించనున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వం హైదరాబాద్ సిటీ పోలీసుకు ఇక్కడే 11.5 ఎకరాలు కేటాయించిందని, దీనిలో రెండు 5 అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నామని కమిషనర్ వివరించారు. ఒకటి సి.ఎస్.డబ్ల్యు కోసం, మరొకటి నగరంలో 7 జోన్లలో సీజ్ చేసిన పలు వాహనాలను నిలిపి ఉంచడానికి (పార్కింగ్ కోసం) అనువుగా ఉండే విధంగా తయారు చేయబోతున్నామని తెలిపారు. గుర్రపుశాలను, గ్రౌండును తయారుచేస్తున్నాము. ప్రభుత్వం టిటిఐ ప్రక్కన మరో 2 ఎకరాలు కేటాయించిందని, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూ. 55 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో ధర్నాలు, ర్యాలీలు, నిరసన దీక్షలు వంటివి ఎల్లప్పుడూ జరుగుతూ ఉంటాయని, ఆ సమయంలో మహిళలను అరెస్ట్ చేయాల్సి వస్తే చాలా ఇబ్బందికరంగా ఉండేదని తెలిపారు. ఈ సమస్యను అధిగమించడానికి హైదరాబాద్ పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో కొత్తగా ఎంపికైన 35 మంది మహిళా కానిస్టేబుళ్ళతో ఒక టీమ్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ టీమ్‌కు “స్విఫ్ట్ ఉమెన్ యాక్షన్ టీమ్” అని నామకరణం చేశారని తెలిపారు.వీరికి గత కొన్ని రోజులుగా కరాటేలో శిక్షణతో పాటు, ధర్నాల సమయాలలో మహిళలను ఏ విధముగా అదుపులోకి తీసుకుని సురక్షితంగా తరలించాలనే దానిపై ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చామని కమిషనర్ వివరించారు. త్వరలో ఇంకా కొంతమందిని చేర్చుకుని 42 మందితో రెండు ప్లాటూన్‌లుగా విభజిస్తామని తెలిపారు. స్విఫ్ట్ ఉమెన్ యాక్షన్ టీమ్‌ను ఇంత మంచిగా తయారు చేసిన అధికారులకు,టీమ్ సభ్యులందరినీ అభినందించినారు. ఈ కార్యక్రమంలో డిసిపి రక్షిత కృష్ణ మూర్తి , సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ డి.కిష్టయ్య, అడిషినల్ డిసిపి,ఎన్.భాస్క ర్ , వెస్ట్ జోన్ అడిషినల్ డిసిపి.ఇక్బాల్ సిద్దిఖీ , ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వంలో ఎంతటి వారైనా అవినీతి చేస్తే శిక్ష తప్పదు

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జూన్ 03, (పీపుల్స్ న్యూస్ ):** ప్రజాప్రభుత్వంలో ఎంతటి వారైనా అవినీతి చేస్తే శిక్ష తప్పదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఒక ప్రకటలో మాట్లాడుతూ నీ బాపుకు నోటీసులు ఇస్తే నీకెందుకు అంత ఉలుకు విచారణకి రమ్మంటే ఎందుకంత ఇంత గుబులు, వెళితే ఎక్కడ దొరికిపోతామో అని టెన్షన్ పట్టుకుందా అన్నారు. 100 కోట్ల లిక్కర్ స్కాం కేసులో జైలుకు వెళ్లి వచ్చిన కవిత నీతులు చెబుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. తెలంగాణ ప్రజలు పది సంవత్సరాలు మీ డ్రామాలు, రాచరిక పోకడలు భరించారు మీకు గుణపాఠం చెప్పారు ఇకనైనా కవిత మీ డ్రామాలు బంద్ చేయాలి అని మళ్లి కొత్త డ్రామాలు తెరలేపొద్దని సత్యం శ్రీరంగం అన్నారు. మీ నాయనకు నోటీసులు ఇచ్చారని ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చేస్తా అంటుంది, మీ హయాంలో మీ నాయన ధర్నా చౌక్ ఎత్తేసారు కదా, దేనికి ధర్నా చేస్తావు కొత్తగా అమరవీరులు గుర్తుకొస్తున్నారు, ధర్నా చౌక్ గుర్తు కోస్తున్నాయి, అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మీ కుటుంబం, మీరు ధర్నా చౌక్ దగ్గర ధర్నా చేయాలంటే ఇప్పటి నుండి రోజు మార్చి రోజు చేయాల్సిందే ఇంకా నోటీసులు వస్తానే ఉంటాయి అంత అవినీతి చేసారన్నారు. నువ్వు మీ నాయనతో కొట్లాడు నీ రాజకీయం చేసుకో డబ్బుల కోసం, అధికారం కోసం అంతే గాని తెలంగాణ అమరవీరులను పావులుగా చేయొద్దు. మీనాయన మేధస్సు రంగరించి ప్రజా ప్రయోజనాల కోసం కట్టిన ప్రాజెక్ట్ అయితే కట్టిన మూడేళ్లకే ఎందుకు కుంగింది చెప్పాలి, మిషన్ కాకతీయ, ధరణిలో, మిషన్ భగీరథ, ప్రాజెక్ట్ కట్టడాల్లో, లిక్కర్ స్కాం ఎన్ని కోట్లు దోచుకున్నారో చెప్పాలి, అంతే కానీ కొత్తగా ధర్నా డ్రామాలు చేయొద్దు. మీ అవినీతి విషయం ప్రజలందరికి తెలుసు. మీకు అమరవీరుల ఉసురు మీకు తగిలిందన్నారు. ఈ నెల జూన్ 5 తేదీన ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య చరిత్రలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత ఒకప్పటి ప్రతిపక్ష నాయకుడు, మన ప్రియతమా నేత ఈనాటి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోజు చెప్పింది జరుగుతుంది ఎంతటి అవనీతిపరుడైన సరే ఎక్కడ దాక్కున్నా సరే పిలిపించి న్యాస్థానం ముందు నిలబెడుతన్నాడు, రాష్ట్ర ముఖ్యమంత్రి అయినాసరే కమిషన్ ముందు, అమెరికా నుండి వస్తూ సిట్ ముందు ఫోన్ ట్యాపింగ్ నిందితుడు ప్రభాకర్ రావు హాజరుకాబోతున్నారు అని, కెసిఆర్ 5 తేదీన కాదు 11 తేదీన వస్తానని చెప్పారని అన్నారు, మీ నిజాయితీని నిరూపించుకోవడానికి మీకు ఒక మంచి అవకాశం వచ్చిందని అన్నారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు స్కాములో పాలు పంచుకున్న ఈటెల రాజేందర్ గారు, హరీష్ రావు గారు మీ నిజాయితీ నిరూపించుకొనే అవకాశం దొరికిందన్నారు. అవినీతి చేసిన వాళ్ళని చట్టం ముందు నిలబెడుతా ప్రభాకర్ రావు గారు మీరు ఏ దేశంలో దాక్కున్నా తెలంగాణకు పిలిపిస్తా చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది అన్నారు. ఈ రోజు అదే జరుగుతుంది అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏదో ఒక దగ్గర ముగింపు పలకాలి కొత్తగా రాష్ట్రం ఏర్పడితే ఇన్నిలక్షల కోట్ల అవినీతి జరిగి, ఫోన్ ట్యాపింగ్ చేసి అనేక కుటుంబాలలో చిచ్చు పెట్టి, బ్లాక్ మెయిల్ చేసి, ప్రతిపక్ష నాయకులకు నిద్రలేకుండా చేసి, వారు చేసే పనులను తెలుసుకోని రాజకీయంగా వాడుకున్న దుర్మార్గమైన చర్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగితే దేశం మొత్తం ఉలిక్కిపడింది అని అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రభుత్వాధినేతగా వారిని చట్టం ముందు ఎవరైనా సమానులే చట్టం తనపని తాను చేసుకుపోతుంది అని మాజీ ముఖ్యమంత్రి అయిన, ఎంతటి ఆఫీసరులైన ఒక్కటే. ఈ ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతుంది ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో శుభా పరిణామం అని అన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో కలహాలు ముక్కలైన కారు పార్టీ కేటీఆర్, కవిత మధ్య కొట్లాట, తీర్చలేక తలపట్టుకున్నకేసీఆర్, భారత సమితి అందుకే ఫాంహౌస్కే పరిమితమైన దొర. ఇంటినే సక్కదిద్దనోడు రాష్ట్రాన్ని మళ్ళీ ఏలుతాడంట ! ఇప్పుడు వెనకడుగు వేస్తే ఇలాంటి అవకాశం రాకపోవచ్చని కవిత ఆలోచన గా కనిపిస్తుంది అని అన్నారు. వత్తిడులకు లొంగిపోతే భవిషత్ లో పార్టీ లో తనకు స్థానం ఉండదని కవిత భయం. బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ లబ్ధి పొందుతుం దని.. తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామని అన్నారని.. కవిత ఇప్పటిదాకా బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం చేయలేదన్నారు. స్వార్ధ రాజకీయాల కోసమే బిసి నినాదం ఎత్తుకుందన్నారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత జాగృతిని బీసీల చేతిలో పెట్టలేదని ప్రశ్నించారు. కవిత చేయని దందా, స్కాం లేదని విమర్శించారు. బతుకమ్మ పేరుతో కవిత బతుకనేర్చిందని.. కేసుల నుండి బయట పడాలంటే కవితకి బీజేపీ సహకారం అవసరం ఉందన్నారు. తాగుడు వల్ల ఆడబిడ్డల పుస్తేలతాడులు తెగుతున్నాయని అన్నారు. జై తెలంగాణ అని పిడికిలి బిగించి దోచుకున్నది కేసీఆర్ ఫ్యామిలీ కదా అని ప్రశ్నించారు. కవిత ఏ వ్యాపారం చేసిందని కోట్ల రూపాయలు సంపాదించిందన్నారు. అవినీతి సొమ్మును జాగ్రత్తగా కాపాడుకోవడానికే కవిత జాగృతిని బలోపేతం చేస్తోందని, సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్, కేటీఆర్, కవిత మీ బ్రతుకులు ఎలా ఉండేయి అని అన్నారు.

# భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, జూన్ 03 :** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి సదస్సు ఎంతగానో దోహద పడుతుందని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి మండలంలోని మెహర్ నగర్, జగత్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిశీలించి పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. భూ భారతి చట్టం అప్పీలు వ్యవస్థను అమలు చేస్తుందని, భూ సమస్యలు ఉన్న రైతులందరూ సదస్సును వినియోగించుకో వాలన్నారు.కొత్త పాస్ బుక్‌లో పేరు తప్పులు పద్దా, నమోదు కాక, సాదా బైనామా కబ్జాలో ఉన్నా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం వెలువరించే మార్గదర్శకాలను అనుసరిస్తూ సాదాబైనామా పీఓటీలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసీల్దర్ పి.శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ నాగేశ్వరరావు, ఎంఆర్ఐ లు గుత్తా వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాక మల్లేశ్ యాదవ్, నాయకులు ఏర్పుల శ్రీనివాస్, ఆకుల వెంకటేశ్, ఎటెందర్ రెడ్డి పాల్గొన్నారు.

# సాదాబైనామాలకు దరఖాస్తుల వెల్లువ తాసీల్దార్ ప్రమీల



**త్రిపురారం, జూన్ 03 :** రెవెన్యూ సదస్సుల్లో సాదాబైనామాల దరఖాస్తులు అధిక సంఖ్యలో వస్తున్నట్లు నల్లగొండ జిల్లా త్రిపురారం తాసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులో భాగంగా తొలిరోజు మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లి, అంజనపల్లి గ్రామాల్లో నిర్వహించిన రైతు సదస్సుల్లో సాదాబైనామాల దరఖాస్తులు, లావోని పట్టాల దరఖాస్తులు అధిక సంఖ్యలో వచ్చినట్లు చెప్పారు. పెద్దదేవులపల్లి గ్రామంలో 213, అంజనపల్లి గ్రామంలో 324 దరఖాస్తులు రైతులు అందించడం జరిగిందన్నారు.ధరణిలో మిస్ అయిన సర్వే నంబర్లకు సంబంధించిన దరఖాస్తులు కూడా అందాయన్నారు. ఇట్టి దరఖాస్తులను రైతు సదస్సుల అనంతరం విచారణ జరిపి కలెక్టర్‌కు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసీల్దార్ శ్రీదేవి, ఆర్ఐలు గుండెబోయిన సైదులు, బ్రహ్మదేవర సంతోష, సీనియర్ అసిస్టెంట్ కల్పన, ముత్యమమ్మ, రేణుక, సంపత్, రమేశ్, ముడిమల్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అవిరెండ్ల వీరయ్య, గజ్జల నారాయణమ్మ, ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# 214 చర్చి గాగిల్లాపూర్ లో అక్రమ నిర్మాణాలు.!

**- రెవెన్యూ అధికారులకు సవాల్గా మారుతున్న అక్రమ గదులు.**

**- ప్రభుత్వ స్థలంలో అక్రమ గదులు.!**

**- కూల్చిన చోట తిరిగి నిర్మాణం.**



**కుత్బుల్లాపూర్ : జూన్ 3 (పీపుల్స్ న్యూస్)**

చర్చి గాగిల్లాపూర్ సర్వే నంబర్ 214 ప్రభుత్వ స్థలంలో కొందరు ప్రబుద్ధులు ప్రభుత్వ స్థలాన్ని అక్రమించి గదులు నిర్మాణం చేస్తున్నారు. కోట్ల విలువ చేస్తే ప్రభుత్వ భూమిలో ఇలా రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణాలు నిర్మించి లక్షల రూపాయలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా ఇప్పటికే పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు వేసిన విషయం తెలిసిందే కొత్తగా నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు పేర్కొంటున్నారు.

**కూల్చిన చోట నిర్మాణాలు..!** రెవెన్యూ అధికారులు సర్వేనెంబర్ 214 లో అనేక అక్రమ గదులను గుర్తించి వాటిని కూలగొడుతున్నప్పటికీ అదే స్థానంలో తిరిగి అక్రమార్కులు గదులు నిర్మిస్తున్నారు. ఒకవైపు అధికారులకు సవాలుగా మారుతున్న అక్రమార్కులు వెనకడుగు వేయకుండా రాత్రికి రాత్రే నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. భావితరాలకు ప్రభుత్వ భూమిని అందించాల్సినటువంటి అవసరం ఉన్నప్పటికీ హాలో అక్రమార్కుల చేతుల్లో పడి ప్రభుత్వ భూములు మొత్తం అక్రాంతమవుతున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ఈ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి తక్షణమే వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సాగులో ఆధునిక పద్ధతులు అవలంభించాలి : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి




**మునుగోడు, జూన్ 03 :** మన కష్టం మనం చేసుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేదే వ్యసాయమని, సాగులో ఆధునిక పద్ధతులు అవలంభిస్తూ రైతులు అధిక దిగుబడులు పొందాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండల కేంద్రంలోని రైతు వేదికలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువ రైతులకు పంటల సాగు మెలకువలపై ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన యువ రైతుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యానవన శాఖ, రైతులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా దశల వారీగా పరిస్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేస్తూ ఎక్కువ దిగుబడిని సాధిస్తున్న యువ రైతులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సమావేశంలో ఆధునిక పద్ధతులను అనురిస్తూ సాగు చేస్తూ ఆధిక దిగుబడిని,ఆధిక రాబడిని పొందుతున్న యువరైతుల విజయగాథలను ఇతర రైతులకు పరచయం చేశారు. ఉద్యానవన శాఖ సలహాలు, సూచనలతో వ్యవసాయం చేస్తే అధిక రాబడి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ, వ్యవసాయశాఖ అధికారులు, ప్రజా ప్రనిదులు, యువ రైతులు పాల్గొన్నారు

# సంగీతంలో తండ్రీకూతుళ్ల గిన్నిస్ రికార్డు



**బండ్లగూడ, జూన్ 3:** హైదరాబాద్‌లోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుణోదయ నగర్ కాలనీకి చెందిన దాసరి సురేశ్ బాబు, అతని కుమార్తె రియా రోస్లిన్ సంగీతంలో గిన్నిస్ రికార్డు సృష్టించారు. ఆన్‌లైన్ కీబోర్డు మెలోడీ పోటీల్లో విజయం సాధించారు. ఈ పోటీలో 18 దేశాల నుంచి 1046 మంది కంటెస్టెంట్‌లు పాల్గొనగా.. దాసరి సురేశ్ బాబు, రియా విజయం సాధించారు. ఈ నేపథ్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారి రిచర్డ్ స్టెన్నింగ్స్ వీరి ప్రతిభను గుర్తించారు.కాగా, సురేశ్‌బాబు ప్రస్తుతం ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తుండగా.. రియా డాన్‌బాస్కో పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. సంగీతంపై ఆసక్తితో ఇద్దరూ హాలెల్ మ్యూజిక్ స్కూల్‌లో శిక్షణ తీసుకున్నారు. ఈ క్రమంలోనే కీబోర్డు మెలోడీ పోటీల్లో పాల్గొని విజయం సాధించి గిన్నిస్ రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో ఈ తండ్రీకూతుళ్లను బండగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిసి అభినందించారు. వారిని శాలువాతో సత్కరించారు.

# శర్మిష్ఠ పనోలికి బెయిల్ నిరాకరించిన కలకత్తా హైకోర్టు



**కలకత్తా** హైకోర్టు లో 22 ఏళ్ల న్యాయ విద్యార్థిని ఇన్‌స్టా ఇన్‌ఫ్లూయెన్సర్ శర్మిష్ఠ పనోలి కి చుక్కెదురైంది. ఆమెకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. దేశంలో వాక్ స్వాతంత్ర్యం ఉన్నదని, అయితే అది ఏ ఒక్కరి మత ప్రయోజనాల ను దెబ్బతీయడాన్ని అనుమతించదని వ్యాఖ్యానించింది.కేసు తదుపరి విచారణను కోర్టు జూన్ 5కు వాయిదా వేసింది. ఆరోజు కేసుకు డైరీని సబ్మిట్ చేయాలని కలకత్తా పోలీసులను ఆదేశించింది. కాగా శర్మిష్ఠ పనోలి ఆపరేషన్ సింధూర్ సందర్భంగా ఓ వీడియోను తన ఇన్‌స్టా ఖాతాలో పోస్టు చేసింది. ఆపరేషన్ సింధూర్‌పై బాలీవుడ్ ప్రముఖులు స్పందించకపోవడాన్ని ఆ వీడియోలో ప్రశ్నించింది. అయితే ఆ వీడియో ఓ మతాన్ని అవమానించేలా ఉందని విమర్శలు రావడంతో ఆమె డిలీట్ చేసింది. తన వీడియో ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించాలని కోరింది.అయినా కలకత్తా పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత ట్రయల్ కోర్టులో హాజరుపర్చగా జూన్ 13 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ట్రయల్ కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ పనోలి తరపు న్యాయవాది కలకత్తా హైకోర్టులో పిటిషన్ వేశారు. కానీ కలకత్తా హైకోర్టు కూడా ట్రయల్ కోర్టు తీర్పునే సమర్థించింది. పనోలీకి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

# రోడ్డు కబ్జా చేసి.. అడ్డంగా గేటు నిర్మాణం.. కోకాపేటలో వింత కబ్జా!



**మణికొండ, జూన్ 3:** కబ్జాలకు కాదేది అనర్హం అన్నట్లుగా.. హైదరాబాద్‌లోని కోకాపేటలో ఏకంగా రోడ్డునే కబ్జా చేసేశారు. మాస్టర్ ప్లాన్‌లో ఉన్న రహదారిని కబ్జా చేసిన ఓ నిర్మాణ సంస్థ.. అక్కడ ఓ గేటును కూడా నిర్మించింది. ఆక్రమణలను అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం సైతం వారికి కొమ్ముకాస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. నార్సింగి మున్సిపాలిటీలో పరిధిలోని కోకాపేట గోల్డెన్‌మైల్ కాలనీ సమీపంలోని కొత్తచెరువు ఎగువ ప్రాంతంలోని సర్వేనెంబరు 102లో మాస్టర్‌ప్లాన్ ప్రకారం వంద అడుగుల రహదారి ఉంది. గత ఆరు నెలల కిందట వరకు ఆ రహదారిపై రాకపోకలు కొనసాగాయి. ఇదే రహదారిపై మున్సిపాలిటీ నిధులతో సగానికి పైగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఇదిలా ఉండగా మూడు నెలల క్రితం ఈ రహదారి మధ్యలోనే ఓ నిర్మాణ సంస్థ గేట్లను ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేసింది. ఇదేమిటని స్థానికులు ప్రశ్నిస్తే తామంతా మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడుకున్నాం.. కబ్జాలకు కాదేది అనర్హం అన్నట్లుగా.. హైదరాబాద్‌లోని కోకాపేటలో ఏకంగా రోడ్డునే కబ్జా చేసేశారు. మాస్టర్ ప్లాన్‌లో ఉన్న రహదారిని కబ్జా చేసిన ఓ నిర్మాణ సంస్థ.. అక్కడ ఓ గేటును కూడా నిర్మించింది. ఆక్రమణలను అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం సైతం వారికి కొమ్ముకాస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవ్వరికీ సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదంటూ సమాధానం ఇస్తున్నారని స్థానికులు తెలిపారు. ప్రజలు రాకపోకలు సాగించే రహదారిని మూసివేయడమే కాక ప్రశ్నించిన వారిపై సెక్యూరిటీ గార్డులతో అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు.ఈ నిర్మాణ రంగ సంస్థ సెల్లారు తవ్వడంతో రహదారి పూర్తిగా కుంగిపోయిందని.. దానికి మరమ్మతు చేయాల్సి ఉండగా మున్సిపాలిటీ అధికారులే తమను గేట్లు ఏర్పాటు చేసుకోమన్నారంటూ సదరు నిర్మాణదారులు చెబుతుండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతా కలిసి రాకపోకలను నిలిపివేసి అడ్డంగా గేటు పెట్టి రహదారిని కమ్మేసి అమ్మేసేందుకు వ్యూహాలు రచిస్తున్నారా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొందరేమో సర్కారు భూములను అప్పగించేస్తే.. మరికొందరు రహదారులను అప్పగించే సంస్కృతిని చాటుకోవడం వెనుక ఆంతర్యమేమిటనే విమర్శలు తలెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి ప్రజల రాకపోకలకు అడ్డంగా రహదారిలో గేటును ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకుని సజావుగా రాకపోకలకు అవకాశం కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

బుధవారం,
జూన్ 04, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




## దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో

# అక్రమ నిర్మాణాలు..!

## దుండిగల్ లో చైన్ మెన్ ల హవా..!? ఒక్కో బిల్డింగ్ దగ్గర లక్షల్లో వసూలు.!












**కుత్బుల్లాపూర్ : జూన్ 3 (పీపుల్స్ న్యూస్)**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారు. బహుళ అంతస్తులు భవనాలు ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేస్తుంటే అధికారులు మౌనం వహించడమే వారి విధిగా కనిపిస్తోంది. నిత్యం అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టాల్సిన అధికారులు చర్యలు లేకపోవడం వలన అనుమతులు కంటే అంతస్తులు పెంచి నిర్మాణం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ మున్సిపల్ కమిషనర్ గాని టౌన్ ప్లానింగ్ అధికారులు గానీ ఏమాత్రం స్పందించకపోవడం పలు వివాదాలకు తావిస్తోంది.

**అక్రమ సెల్లార్లు.. అడ్డగోలు అంతస్తులు.!**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అనేక ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతూనే ఉన్నాయి. కొందరు ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ సెల్లారులను నిర్మిస్తున్నారు. సెల్లారుల నిర్మాణం ప్రభుత్వం దాదాపు అనుమతులు ఇవ్వడం లేదు. భద్రత కారణాల దృష్ట్యా సెల్లార్లకు అనుమతులు నిరాకరిస్తుంది. మరోవైపు కొందరు నిర్మాణదారులు నామమాత్రపు అనుమతులు తీసుకుని ఆపైన రెండు, మూడు అంతస్తులను పెంచి నిర్మాణం చేస్తున్నారు. దీనివలన స్థానిక ప్రజలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. మరి కొందరైతే రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ భవనాలుగా నిర్మిస్తున్న సంఘటనలు కనిపిస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవలసిన అధికారులు అటు వైపు తొంగి చూడడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతున్నప్పటికీ అక్రమ నిర్మాణాలను కట్టడచేసే దిశగా ప్రయత్నాలు జరగడం లేదు.

**అంతా చైన్ మెన్ ల హవా..!?**
మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు వద్ద చైన్ మెన్ లే కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. సదరు అక్రమ నిర్మాణాలు దగ్గర ఒక్కొక్క అంతస్తుకు ఒక్కో రేటు చొప్పున వసూలు చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. వీరు కలెక్షన్ కింగ్లు గా మారి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసిన అనంతరం వాటిని మిగతా అధికారులకు సైతం వాటాలు వేసుకుంటున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. బాధ్యత కలిగిన అధికారులుగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవలసిన వారు ఇలా అక్రమ సంపాదనకు పాల్పడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగుతున్నారని ప్రజల మండిపడుతున్నారు. ప్రభుత్వ వేతనాలు తీసుకుంటూ కూడా ప్రభుత్వం తరపున విధులు నిర్వహించకుండా వ్యక్తిగత సంపాదన కోసం ఆరాటపడడం సరైనది కాదని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టి నిబంధనలు పాటించకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# భారతదేశ అధికారిక భాష ఏంటి..? డీఎంకే ఎంపీ కనిమొళి సమాధానమిదే..

**పాకిస్థాన్** చేపడుతున్న ఉగ్రవాదం గురించి ప్రపంచ దేశాలకు భారతీయ ఎంపీలు వివరిస్తున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత కొన్ని ఎంపీ బృందాలు విదేశాల్లో పర్యటిస్తున్నాయి. అయితే ప్రస్తుతం డీఎంకే ఎంపీ కనిమొళి నేతృత్వంలోని అఖిపలక్ష దౌత్య బృందం స్పెయిన్‌లో ఉన్నది. ఈ సందర్భంగా మాడ్రిడ్‌లో ప్రవాస భారతీయులతో జరిగిన సమావేశంలో ఎంపీ కనిమొళికి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. భారతదేశ జాతీయ భాష ఏంటి..? అని ఎంపీ కనిమొళిని ప్రశ్నించారు. దీనికి ఆమె స్పందిస్తూ భారతదేశ జాతీయ భాష 'భిన్నత్వంలో ఏకత్వం' అంటూ సమాధానమిచ్చారు. 'భారతదేశ జాతీయ భాష భిన్నత్వం, ఏకత్వం. ఇదే మా ప్రతినిధి బృందం ప్రపంచానికి ఇచ్చే సందేశం. నేడు ఇదే అత్యంత ముఖ్యమైన విషయం' అంటూ మాడ్రిడ్‌లోని భారతీయ సభ్యుడి ప్రశ్నకు సమాధానంగా



చెప్పుకొచ్చారు. జాతీయ విద్యా విధానం విషయంలో తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య ఇటీవల భాషా పరమైన విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ కనిమొళి సమాధానం ఆసక్తికరంగా మారింది. మరోవైపు మాడ్రిడ్‌లో మీడియాతో కనిమొళి మాట్లాడుతూ.. భారత్‌లో జరుగుతున్న ఉగ్రదాడులకు, మిగితా దేశాల్లో జరుగుతున్న దాడులకు తేడా ఉన్నట్లు ఆమె చెప్పారు. భారత్‌లో జరుగుతున్న ఉగ్రదాడులను ఓ దేశం స్పాన్సర్ చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఆ తేడాను ప్రపంచ దేశాలకు వివరిస్తున్నామని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ చెప్పినట్లుగా ఉగ్రవాద స్పాన్సర్ దేశాల గురించి వివరిస్తున్నట్లు చెప్పారు. పరిస్థితిని అర్థం చేసుకున్న దేశాలు.. ఇండియాకు మద్దతు ఇస్తున్నాయని, ఎందుకంటే ఉగ్రవాదం హద్దులు దాటుతోందని ఆయా ఆదేశాలు అంగీకరిస్తున్నట్లు ఎంపీ కనిమొళి చెప్పారు.

# వివిధ డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్ కు దరఖాస్తుల ఆహ్వానం

**ఉస్మానియా యూనివర్సిటీ** పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్ కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ, బీఎస్ డబ్ల్యూ తదితర కోర్సుల నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని, ఫలితాలను తమ వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు .మెమోలను సంబంధిత కళాశాల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని పేర్కొన్నారు. ఈ ఫలితాల రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్ కు రూ.500 చొప్పున చెల్లించి ఈ నెల 9వ తేదీలోగా, రూ.200 అపరాధ రుసుముతో



11వ తేదీ వరకు టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జవాబు పత్రాల నకలు కావాల్సినవారు ఒక్కో పేపర్ కు రూ. 1000 చొప్పున చెల్లించి ఈ నెల 11వ తేదీ వరకు తమ కార్యాలయంలో చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ లోచూసుకోవాలనిసూచించారు.

# కుమార్తెపై అత్యాచారయత్నం.. భార్య దారుణ హత్య.. నిందితుడికి బెయిల్ నిరాకరించిన కోర్టు..!

**ఢిల్లీ** అతడు కామంతో కళ్లు మూసుకుపోయి మృగంలా ప్రవర్తించాడు. నిండా తొమ్మిదేళ్లు కూడా లేని కన్నబిడ్డనే చెరబట్టేందుకు ప్రయత్నించాడు. బిడ్డపట్ల భర్త ప్రవర్తనను చూసి హతాశురాలైన అతడి భార్య ఎదురుతిరిగింది. భర్తను నిలువరించింది. దాంతో ఆగ్రహం పట్టలేకపోయిన భర్త ఆమెను గొంతు నులిమి చంపేశాడు. దాదాపు ఏడాదిన్నర క్రితం జరిగిన ఈ ఘటనలో అరెస్టయిన నిందితుడు బెయిల్ కోసం పిటిషన్ వేయగా కోర్టు తిరస్కరించింది.వివరాల్లోకి వెళ్తే.. ఢిల్లీ కి చెందిన ఓ వ్యక్తి 2023 నవంబర్ 7, 8 తేదీల మధ్య రాత్రి మైనర్ అయిన తన 9 ఏళ్ల కుమార్తెపై అత్యాచారానికి ప్రయత్నించాడు. అది గమనించిన అతడి భార్య అడ్డుపడింది. గట్టిగా కేకలు వేసి




భర్తను నిలువరించింది. ఇది మనసులో పెట్టుకున్న నిందితుడు మరుసటి రోజు భార్యతో గొడవపడ్డాడు. ఆమెను గొంతు నులిమి చంపేశాడు.అప్పట్లో కుమార్తె ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపర్చగా జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ప్రస్తుతం అతడు రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఈ క్రమంలో బెయిల్ కోసం ఢిల్లీ కోర్టులో పిటిషన్ వేశాడు. అతడి పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన న్యాయస్థానం బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు : అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**నల్లగొండ రూరల్, జూన్ 03 :** భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, ఈ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. రెవెన్యూ సదస్సులో భాగంగా నల్లగొండ మండలంలోని ముషంపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. మండలంలోని అప్పాజీపేట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో నల్లగొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. భూ



సమస్యల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో తాసిల్దార్ హరిబాబు, ఆర్ఐ గౌస్ అలీ, ఏఆర్ఐ,వీఆర్ఏలు,ఇతరసిబ్బందిపాల్గొన్నారు.

# ఎంజీయూ నేటి డిగ్రీ పరీక్షల్లో 14 మంది విద్యార్థులు డీబార్

**నల్లగొండ విద్యా విభాగం (రామగిరి), జూన్ 03 :** మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న డిగ్రీ పరీక్షల్లో భాగంగా మంగళవారం జరిగిన నాల్గొవ, ఐదవ సెమిస్టర్ పరీక్షల్లో 14 మంది విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతూ డీబార్ అయినట్లు ఎంజీయూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి.ఉపేందర్ రెడ్డి తెలిపారు. నేడు ఉదయం జరిగిన నాలుగో సెమిస్టర్ పరీక్షలకు 2,004 మంది హాజరు కావాల్సి ఉండగా 1,791 మంది హాజరయ్యారు. 206 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షల్లో ఏడుగురు డీబార్ కాగా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గురు, సూర్యాపేట ఆర్కే ఎల్కే డిగ్రీ కళాశాలలో ఒకరు, స్పందన డిగ్రీ కళాశాలలో ఒకరు, ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో ఒకరు, మోత్కూర్ లోని శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాలలో ఓ విద్యార్థి డీబార్ అయ్యారు.అదేవిధంగా




మధ్యాహ్నం జరిగిన ఐదవ సెమిస్టర్ పరీక్షలకు 1,833 మంది హాజరు కావాల్సి ఉండగా 1,555 మంది హాజరయ్యారు. 271 మంది గైర్హాజరు కాగా ఏడుగురు డీబార్ అయ్యారు. ఈ పరీక్షలో రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకరు, నల్లగొండలోని నీలగిరి డిగ్రీ కళాశాలలో ఒకరు, సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ఒకరు, డీవీఎం కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ఒకరు, భువనగిరి స్టాండ్ ఫర్ ఉమెన్ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, మిర్యాలగూడ విజేత డిగ్రీ కళాశాల ఒకరు డీబార్ అయ్యారు.

# రేవంత్‌రెడ్డి బతికేటోడిని బతకనిస్తలే.. ఫ్రీ బస్సుతో ఉపాధి పోయిందని ఆటో డ్రైవర్ ఆత్మహత్యయత్నం

**శివ్వంపేట, మే 3 :** అప్పులు పెరిగి మనోవేదనకు గురై ఆటో డ్రైవర్ సెల్ఫీ తీసుకుంటూ పురుగుల మందు తాగిన ఘటన శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే కొత్తపేట గ్రామానికి చెందిన కంచాన్‌పల్లి శేఖర్‌కు కుటుంబ అవసరాల కోసం చేసిన అప్పులు దాదాపు రూ.20 లక్షల వరకు ఉన్నాయి. దీంతో అప్పులు ఎక్కువయ్యాయని హైదరాబాద్‌కు గత మూడు సంవత్సరాల కిందట వలస వెళ్లి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.కొత్తపేట గ్రామం మీదుగా ట్రిబుల్ ఆర్ రోడ్డు పోతుండటంతో ఆ రోడ్డులో 25గుంటల వరకు శేఖర్‌కు చెందిన భూమి పోతుంది. నష్టపరిహారం ఇస్తే తన అప్పులు తీర్చుకుందామనుకున్న శేఖర్ నష్టపరిహారం రాకపోవడంతో అప్పుల బాధ ఎక్కువైంది. తనకున్న మూడెకరాల సీలింగ్ భూమిని ఇతరులు కబ్జా చేశారు. మరోవైపు ఫ్రీ బస్సు వచ్చినప్పటి నుంచి ఆటోకిరాయిలు లేక కుటుంబాన్ని సైతం పోషించలేని పరిస్థితి దాపురించిందని తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. కొత్తపేటకు వచ్చిన శేఖర్ సెల్ఫీ వీడియో తీసి తన బాధలు వెల్లగక్కాడు.కేసీఆర్ సార్ ఉన్నప్పుడే చాలా బాగుండే%%% రేవంత్‌రెడ్డి సార్ మంచిగ జేయట్లేదు., రేవంత్‌రెడ్డి ఫ్రీ బస్సు పెట్టడం వల్ల ఉన్న ఉపాధి కోల్పోయిన. నాలాంటి ఆటో డ్రైవర్లు ఎంతో మంది ఉపాదికోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశాడు. కేసీఆర్ సార్ మంచిగ చేసిండు.



రేవంత్‌రెడ్డి బతికేటోడిని బతకనిస్తలే అని ఆవేదన చెందాడు. మాలాంటోళ్లను ఆదుకోవడం కేసీఆర్ సార్‌తోనే ఐతది. రేవంత్‌రెడ్డి సార్‌తో కాదు అని పురుగుల మందు తాగి కుటుంబీకులకు వీడియో పంపాడు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబీకులు వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉపాదికోల్పోయి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన శేఖర్‌ను మంగళవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి చేరుకొని పరామర్శించారు. మంచి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డాక్టర్లకు సూచించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా శేఖర్‌కు సంబంధించిన భూ సమస్యను పరిష్కరించాలని ఆర్‌డీఓ, తహశీల్దార్లను ఆదేశించారు. ట్రిపుల్‌ఆర్ నష్టపరిహారం త్వరగా అందించాలని అధికారులతో మాట్లాడారు.

# గుండెజబ్బుల ప్రమాదం పెంచుతున్న కరోనా..! చిన్నపాటి లక్షణాలు కూడా డేంజరేనంటున్న స్టడీస్..!

కరోనా మహమ్మారి 2019 సంవత్సరంలో చైనాలో వెలుగులోకి వచ్చింది. తక్కువ సమయంలోనే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. కొంతకాలంగా సైలెంట్ అయిన వైరస్.. ఇటీవల మళ్లీ విరుచుకుపడుతున్నది. మహమ్మారి వెలుగులోకి వచ్చినప్పటి నుంచి పలు అధ్యయనాలు కరోనా వైరస్ శ్వాసకోశ వ్యాధులకు కారణమైనప్పటికీ.. శరీరంలోని అనేక భాగాలపై దుష్ప్రభావం కలిగిస్తుందని తెలిపాయి. కరోనావైరస్ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు నిర్వహించారు. ఇటీవలి ఓ అధ్యయనంలో కొవిడ్‌తో గుండె సంబంధిత సమస్యలతో మరణాలు వేగంగా పెరిగినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు, కార్డియాకరెస్ట్ కేసులు పెరిగాయని పలు నివేదికలు పేర్కొన్నాయి.వైరస్ వెలుగులోకి వచ్చాక గుండె సంబంధిత మరణాలు పెరిగినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మసాచుసెట్స్‌లో మరణించిన దాదాపు 1.28లక్షల మంది మరణ ధ్రువీకరణపత్రాల డేటాను పరిశోధకుల బృందం విశ్లేషించి హెచ్చరికలు జారీ చేశారు. మహమ్మారి నుంచి 2020 నుంచి 2023 మధ్య గుండె సంబంధిత మరణాల రేటు గణనీయంగా ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగంలో ప్రొఫెసర్, రీసెర్చ్ డైరెక్టర్ జాసన్ హెచ్ వాస్ఫీ మాట్లాడుతూ కరోనా ఇన్ఫెక్షన్ గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేసిందని గత అధ్యయనాలు స్పష్టం చేశాయన్నారు. వైరస్ ప్రారంభం నుంచి గుండెపోటు, కార్డియాకరెస్ట్‌తో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు గుర్తించామన్నారు. మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్‌తో ఆసుపత్రిలో చేరే వారి సంఖ్య 20-34శాతం తగ్గిందని ఆసుపత్రి డేటా చూపిస్తుందని, అయితే గుండెపోటు మరణాలు పెరిగాయని.. మహమ్మారి సమయంలో ఇతర



ఆరోగ్య సేవల్లో లోపాన్ని హైలెట్ చేస్తుందని అధ్యయనాలు పేర్కొన్నాయి.అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ఓ నివేదిక కోవిడ్-19 బాధిత వ్యక్తులు భవిష్యత్‌లో మూడేళ్ల తర్వాత ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా గుండెపోటు, స్ట్రోక్, అకాల మరణాలు సంభవించే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉంటుందని తెలిపింది. లాస్ ఏంజిల్స్‌లోని సదరన్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పబ్లిక్ హెల్త్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ హూమన్ అల్లే మాట్లాడుతూ.. పాజిటివ్ పరీక్షించినప్పటికీ తీవ్రమైన లక్షణాలు కనిపించని వారికి కూడా హృదయ సంబంధ సమస్యల ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. కరోనావైరస్ కొంతమంది వ్యక్తులకు దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తున్నట్లు కనిపిస్తోందని పరిశోధకులు పేర్కొన్నారు.కరోనా ఇన్ఫెక్షన్ మన శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే విషయంపై అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న శాస్త్రవేత్తల బృందం ఇటీవల అధ్యయనంలో ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించింది. గర్భదారణకు ముందు, గర్భదారణ సమయంలో కొవిడ్ ఇన్ఫెక్షన్ సంభవిస్తే.. గర్భం దాల్చిన 20వ వారానికి ముందు గర్భస్రావం అయ్యే ప్రమాదం రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని అధ్యయనంలో తేలింది. గర్భధారణ సమయంలో కరోనా ఇన్ఫెక్షన్ గర్భస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయని అమెరికాలోని హ్యూస్టన్‌కు చెందిన ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ మైకేలా సాండోవల్ చెప్పారు. ఈ క్రమంలో మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# నకిలీ డిగ్రీ పట్టాతో అమెరికాకు.. వెనక్కి పంపించేయడంతో ఫేక్ సర్టిఫికెట్ల ముఠా గుట్టు రట్టు




**శంషాబాద్ రూరల్, జూన్ 3 :** లక్షలు తీసుకుని నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు అమ్ముతున్న ముఠా గుట్టు రట్టయ్యింది. ఫేక్ సర్టిఫికెట్‌తో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఓ వ్యక్తి.. దొరికిపోయి ఇండియాకు తిరిగి రావడంతో ఈ ముఠా పట్టుబడింది. హైదరాబాద్‌లో దొరికిన ముఠాకు సంబంధించిన వివరాలను శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్ మీడియాకు వివరించారు.నల్గొండ జిల్లాకు చెందిన గోపాల్ రెడ్డి డిగ్రీ సర్టిఫికెట్ కావాలని 2021 ఆగస్టులో హస్తినాపురానికి చెందిన అశోక్ అనే వ్యక్తిని ఆశ్రయించారు. అశోక్ రూ.80 వేలు తీసుకుని తమిళనాడులోని మధురై కామరాజ యూనివర్సిటీలో 2015-18 మధ్యలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసినట్లు నకిలీ సర్టిఫికెట్ అందించాడు. ఇందుకోసం కేరళ రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి సహకారంతో అశోక్ ఈ సర్టిఫికెట్ తీసుకొచ్చాడు. కాగా, నకిలీ సర్టిఫికెట్‌తో అమెరికాలోని వెబ్‌స్టార్ యూనివర్సిటీలో గోపాల్ రెడ్డి అడ్మిషన్ తీసుకున్నాడు. ఈ క్రమంలో 2023 సెప్టెంబర్‌లో గోపాల్‌రెడ్డి అమెరికా వెళ్లాడు. 15 నెలల విద్యాభ్యాసం తర్వాత గోపాల్ రెడ్డి సెలవులపై ఇండియాకు వచ్చాడు. కొద్దిరోజుల తర్వాత తిరిగి అమెరికాకు వెళ్లగా.. అక్కడ ఎయిర్‌పోర్టు నుంచే అధికారులు తిరిగి పంపించేశారు. దీంతో శంషాబాద్ విమానశ్రయానికి చేరుకున్న గోపాల్‌రెడ్డిపై అనుమానం వచ్చిన ఆర్‌జీఐఏ ఇమ్మిగ్రేషన్ అధికారులు అతని సర్టిఫికెట్లు పరిశీలించగా నకిలీవని తేలింది. దీంతో గోపాల్ రెడ్డిని శంషాబాద్ ఆర్‌జీఐఏ అవుట్‌పోస్టు పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# లండన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు బర్త్ డే వేడుకలు

ఎన్నారై బీఆర్ఎస్ యూకే ఆధ్వర్యంలో లండన్‌లోని టవర్ బ్రిడ్జి దగ్గర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్నారై బీఆర్ఎస్ యూకే మెంబర్‌షిప్ కో ఆర్డినేటర్ అంజన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముందుగా కేక్ కట్ చేసి హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. హరీశ్‌రావు ప్రజాసేవలో పరిపూర్ణుడని, ప్రజల మనసు గెలిచిన నాయకుడని కొనియాడారు. తరుణ్ లూనావత్ మాట్లాడుతూ.. హరీశ్‌రావు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత అని, వారు ఆరోగ్యంగా శతవసంతాలు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, మెంబర్‌షిప్ కో ఆర్డినేటర్ అంజన్ రావు, ఈవెంట్స్ ఇంచార్జ్ తరుణ్ నాయక్, దిలీప్, అనిల్ యాదవ్, సాయి చరణ్ రావు, రమేష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జంమ్మి బి లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు

**భూ భారతి చట్టం 2025,భూ సమస్యల పరిష్కారం కోరకై గ్రామ గ్రామన రెవెన్యూ సదస్సులు. ఎమ్మార్వో సి భాస్కర్**






**సంగారెడ్డి,కంగ్టి,జున్ 03** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని జంమ్మి బి గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి చట్టం 2025 ప్రకారం రైతు సోదరులు తరచుగా భూ సమస్యల కొరకు తిరిగి వేసారకూడదన్న సదుద్దేశంతో,గ్రామ గ్రామన రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.భూ భారతి చట్టం 2025 ద్వారా రైతుల యొక్క సమస్యను తెలుసుకొని సత్వర పరిష్కారం చేసే దిశగా గ్రామ రెవిన్యూ సదస్సులను నిర్వహించి పరిష్కరిస్తున్నామని ఎమ్మార్వో సి భాస్కర్, అన్నారు.భూ అవకతవకల విషయంలో భూ యజమానులు మీ సమస్యల సర్వ ఆధారాలతో వచ్చినట్లయితే సమస్య పరిష్కరించడానికి ఇబ్బంది కాకుండా ఉంటుందని అన్నారు. గతంలో మాన్యువల్ గా రాసే రికార్డును కంప్యూటరికరణ చేసేటప్పుడు చిన్నచిన్న ఒడిదొడుకులు జరిగి ఉంటే భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రికార్డులను సరి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మలేష్వారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ గుండు మోహన్, వినోద్,గోపాల్,మలేష్, ప్రవీణ్,శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి సంతోషిని, ఏఎన్ఎం సురేఖ, రైతులు దత్తు రావు, అంజయ్య చారి,దత్తు రెడ్డి,ప్రతాప్ రెడ్డి,దారం సంగమేష్,తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలను వేసుకోవాలని రైతులకు వ్యవసాయ అధికారి భాస్కర్ విజ్ఞప్తి



**ఓదెల: జూన్ 3** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రం లో నీ రైతు వేదిక లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమం వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ ద్వారా నిర్వహించారు. కార్యక్రమం లో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వ్యవసాయ శాస్త్ర వేత్త విజయ భాస్కర్, మండల వ్యవసాయ అధికారి భాస్కర్ పాల్గొని రైతులకు వరిలో కె ఎన్ ఎం 7715, కె ఎన్ ఎం 12510, కె ఎన్ ఎం 118, కే ఎన్ ఎం 1638 అనే రకాలు, పెసర లో ఎం జి జి 295 అనే రకాన్ని రైతులకు ప్రతి రెవెన్యూ గ్రామానికి మూడు విత్తన కిట్ల చొప్పున రైతులకు అందచేశారు. సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రైతు సోదరులు ప్రభుత్వం చేపట్టిన నాణ్యమైన విత్తనాల సరఫరా ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు స్థాయి లో అధికారులు శాస్త్రవేత్తలు సలహాలు సూచనల తో రైతులు నాణ్యమైన విత్తన ఉత్పత్తి చేసుకోవచ్చు అని ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. మండలం లో 11 రెవెన్యూ గ్రామాలకు గాను 22 వరి 11 పెసర విత్తన మినీ కిట్ పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమం లో వ్యవసాయ శాస్త్రవేత్త విజయ భాస్కర్, మండల వ్యవసాయ అధికారి భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# శంకరం తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న చెన్నారావుపేట ఎంపీడీవో శ్రీవాణి.**
**- పేదింటి కళ సాకరమైంది - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్.**



**చెన్నారావుపేట: 3 జూన్** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, శంకరం తండా గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చెన్నారావుపేట ఎంపీడీవో శ్రీవాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ఇళ్ళ నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, హౌసింగ్ ఏఈ భవ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు, సుధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ భద్రు నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు హనుమ నాయక్, భూక్య సూర్య నాయక్, దరవత్ బుద్దు, ప్రశాంత్, రమేష్, మురహరి, శంకర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి ప్రతిభా పురస్కారం అందుకున్న బైరవోని అఖిల్

**అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**గుర్రంపోడు: జూన్ 4 :** గుర్రం పోడు మండలం కొప్పోల్ గ్రామానికి చెందిన బైరవోని యాద య్య శివ కుమారి దంపతుల కుమారుడు అఖిల్ 10వ తరగతి ప్రతిభా పురస్కారం అందుకున్నాడు.మంగళవారం హైదరాబాద్ లో 2024-25 సంబంధించి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రతిభ పురస్కారాలు అందజేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి 7గురు విద్యార్థులు ఈ పురస్కారాన్ని అందుకు న్నారు. బైరవోని అఖిల్ మిర్యాల గూడ అవంతి పురం బీసీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివి 600మార్కులకు గాను 577మార్కులు సాధించాడు. అఖిల్ ప్రతిభా పురస్కారంతో పాటు రూ.10,000 నగదును గురుకులాల రాష్ట్ర కార్యదర్శి సైదులు చేత అందుకున్నాడు. ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని ఆయన అన్నారు.

# రహదారి పనులను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు ధర్నా చేపట్టిన రణవెల్లి గ్రామస్తులు...



**చింతల మానేపల్లి:జూన్ 03** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజక వర్గంలోని చింతల మానేపల్లి మండలం రణవల్లి గ్రామం నుండి టేకంగూడ వరకు రోడ్డు పనులు నిర్వహిస్తున్నారు. అట్టి రహదారి పనులని ఫారెస్ట్ అధికారులు వచ్చి ఇది ఫారెస్ట్ భూమి అంటూ, రోడ్డు వేయరాదని, చరవాణి ద్వారా సంప్రదించి మీరు రోడ్డు వేయొద్దని, పనులను వెంటనే ఆపి వేయాలని, కాంట్రాక్టర్లను కోరడం జరిగింది. అందులో కాంట్రాక్టర్లు రణవెల్లి గ్రామంలోకి గ్రామ పెద్ద మనుషులకు చెప్పడం జరిగింది. అనంతరం రణవెల్లి గ్రామస్థులు రహదారిపై ధర్నా నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించాలని, వర్షాకాలం వస్తే చాలా ఇబ్బందులు ఎదురుకోవల్సి వస్తుందని,ఆవేదన వ్యక్తం చేశారు.. రహదారి ఫారెస్ట్ ల్యాండ్ కాదని, ఇది కొత్తగా ఏం కాదంటూ, గత 30 సంవత్సరాల నుంచి రోడ్డు ఉందని, కొత్త రహదారి ఎంకాదని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులకు, కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. రణవెల్లి గ్రామ పెద్దలు తిప్పర్తి శంకరి మాట్లాడుతూ, మా గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించాలని,ఉన్నత అదధికారులను, ప్రజా ప్రతినిధులను కోరగా తక్షణమే పై అధికారులు స్పందించి,గత ముప్పై సంవత్సరా లుగ ఉన్న రహదారి పనులను పూర్తి చేయాలని, లేకపోతే రణవెల్లి గ్రామస్థులమంత జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని,అభివృద్ధి పనులను అడ్డుకోవద్దని అధికారులపై ఆగ్రహిం చారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి శంకర్, రణవెల్లి గ్రామస్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు సాగు చేస్తున్న భూములకు డి పట్టాలు ఇచ్చేవరకు పోరాడుతాం.....

**సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు**




**కురుపాం నియోజకవర్గం: జూన్ 3** : జియ్యమ్మవలస మండలం , అలమండ రెవిన్యూ లో సర్వేనంబర్ 177 గత 40 సంవత్సరాలు గా సాగుచేస్తున్న గిరిజనులకు, పేదలుకు డి పట్టాలు ఇవ్వాలని మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం పార్టీ ఆద్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు మాట్లాడుతూ జియ్యమ్మవలస మండలం లో అలమండ, రెవెన్యూ లో సుమారు ,100 ఎకరాల భూమిని గత 40 సంవత్సరాలు గా సాగుచేస్తున్నారు అని అనేక సార్లు పట్టాలు కోసం దరఖాస్తులు చేసినప్పటికీ ఇంత వరకు పట్టాలు మంజూరు చేయలేదని అన్నారు. ఒక్క అలమండ పంచాయితీ కాకుండా టుంబలి, చంద్రశేఖర్ రాజుపురం, రావాడ, లక్ష్మీ పేట, బల్లేరు, కిడిగేసు గ్రామాల్లో ఆనేక మందికి కూడా పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ అధికారులు కనీసం సర్వే చేసి సాగుచేస్తున్న భూమిని గుర్తించాలని కోరారు, అనంతరం తహసీల్దార్ కి మోమోరాండం ఇవ్వడం తో తహసీల్దార్ స్పందిస్తూ పరిశీలన చేసి అర్హులుకు పట్టాలు ఇప్పిస్తామని అన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల కార్యదర్శి కె. సీతారాం,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు భూటాల మోహన్ రావు,గిరిజనసంగం మండల కార్యదర్శి గోరపాడు సోమయ్య గిరిజనులు పాల్గోన్నారు.

# విద్యుత్ ఫీడర్ తొలగించి వైర్లు ఎత్త కెల్లారని దొంగలు



**జుక్కల్:జూన్ 03,** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం హంగర్గా, పడంపల్లి గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ ఫీడర్ తొలగించి వైర్లు ఎత్త కెల్లారని విద్యుత్ అది,కారులు తెలిపారు. ఎస్ ఎస్-33 16కేవి, పడంపల్లి ఏ ఎస్ 18 హంగర్గా ఫీడర్ 25కేవీఏ, ఎస్ ఎస్-07 25కేవీఏ పడంపల్లి, 11కేవి, హంగర్గా ఫీడర్ నుంచి దొంగలించారని విద్యుత్ లైన్‌మెన్ నాగప్ప వివరించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు,విచారణ చేస్తున్నారని పేర్కొన్నారు

# అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే విజయచంద్ర దంపతులు



**పార్వతిపురం మన్యం జిల్లా**
పార్వతీపురంలో ఇప్పల పోలమ్మ, ఎర్ర కంచమ్మ పండుగలు మంగళవారం అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తెల్లవారుజాము నుండే వేలాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర శ్రీమతి అనూష దంపతులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం ఇప్పల పోలమ్మ, ఎర్ర కంచమ్మ అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ చంద్ర మాట్లాడుతూ మూడేళ్ల తర్వాత శ్రీ ఇప్పల పోలమ్మ, శ్రీ ఎర్రకంచెమ్మ పండుగలు అంగరంగ వైభవంగా జరుగుతుండడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పండగలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది అమ్మవారి దర్శనానికి భారీ ఎత్తున భక్తులు రావడం ప్రజల్లో ఆధ్యాత్మికత పెరిగింది అనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. పార్వతీపురం పరిసర ప్రాంతాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు ఎమ్మెల్యే విజయ చంద్ర తెలియజేశారు.

# గుడుంబా తయారు చేసిన అమ్మిన కఠిన చర్యలు పోత్కాపల్లి ఎస్సై దీకొండ రమేష్



**ఓదెల: జూన్ 3**
పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల లోని కొలనూరు గ్రామం లో గుడుంబా స్థావరంపై రైడ్ చేసి 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం, 5 లీటర్ల గుడుంబా ను పట్టుకొని దానిని తయారుచేసిన బోదాసు పద్మ భర్త పేరు సదయ్య వయసు 40 సంవత్సరాలు కులం వడ్డెర కొలనూరు గ్రామం అనే ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇట్టి రైడ్ లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, హెడ్ కానిస్టేబుల్ కిషన్, కానిస్టేబుల్స్ రాజేందర్ రాము లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి సదస్సును సద్వినియోగం చేసుకోగలరు

**డోంగ్లి డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్**



**డోంగ్లి: జూన్ 03** కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలం సిర్పూర్ లో మంగళవారం రోజున రెవెన్యూ సదస్సు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు ఉపయోగపడతాయన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ క్రాంతి కుమార్,ఆర్ ఐ సాయిబాబా పాల్గొన్నారు.

# నూతనంగా వచ్చిన ఎమ్మార్వో కు ఘన సన్మానం...

**-మాలి సంక్షేమ సంఘ నాయకులు.**



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: జూన్ 03,** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలానికి బదిలీపై వచ్చిన ఎమ్మార్వో వి.ప్రమోద్ ని మాలి సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సంఘ ప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావు మాట్లాడుతూ బదిలీపై మండలానికి వచ్చిన ఎమ్మార్వో వి. ప్రమోద్ మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మా ఆకాంక్ష.ఆయన నాయకత్వంలో ప్రజల అవసరా లకు తగిన విధంగా పరిపాలనజరగాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షులు ఆదే నాందేవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి నీకోడే గంగారం, మండల అధ్యక్షు లు సెండే నాందేవ్,మాజీ సర్పంచులు ఆదే శ్రీనివాస్, జ్యోతిరావు-నిహారిక, సెండే ముక్తేశ్వర్, ఆదే చందు, మోర్లె పాండురంగ్,లెందుగురె శంకర్, మోర్లె నాగేష్,మందాడే భీంరావ్,ఆదే నారాయణ, వాడాయి వెంకటి,ఆదే లక్ష్మణ్ మరియు సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది.

## యోగాంధ్ర కార్యక్రమంలో కర్నూలు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమం




**కర్నూలు జిల్లా**
యోగాంధ్ర యోగ మాసోత్సవాల్లో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు రాక్ గార్డెన్ వద్ద నిర్వహిస్తున్న యోగా కార్యక్రమం యోగాసనాలు వేస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత గారు, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య గారు, యోగాభ్యాసకులు

## వైకాపా కార్యకర్తను పరామర్శించిన నాయకులు



**యాడికి జూన్ 3:**మండల పరిధిలోని బోయరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైకాపా మండల జాయింట్ సెక్రెటరీ మారుతి కుమార్ తెదేపా నాయకులు కార్యకర్తల దాడిలో గాయపడి అనంతపురం సర్వజన ఆసుపత్రి యందు చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న యాడికి వైకాపా మండల కన్వీనర్, తూట్రాలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సంజీవ రాయుడు , రాయల చెరువు వైకాపా సమన్వయ కర్త తలారి నాగేష్ , చందన సీనియర్ వైకాపా నాయకుడు వెంకటరామిరెడ్డి పరామర్శించారు. అధైర్య పడొద్దు అండగా మేము ఉంటామని భరోసా కల్పించారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



**యాడికి జూన్ 3 :**యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో బీసు శ్యాంప్రసాద్ (రిటైర్డ్ పోస్టుమాస్టర్), భార్య సుగుణమ్మ, కుమారుడు బిసు జాషువా, కోడలు జయప్రద, మనవళ్లు శ్యామ్ రిచ్, శ్యామ్ రిక్కీ వీరి కుటుంబము అగాపే ఆశ్రమాన్ని ప్రేమించి ఎంతోమంది ఎన్నో విధాలుగా సహాయం చేస్తున్నారు. మేము కూడా మా వంతుగా ఏదైనా ఆశతో ఆశ్రమంలోని నిరాశ్రయులకు భోజనాలు సిద్ధపరిచి కుటుంబముతో కలిసి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, సన్నిహితులు, స్నేహితుడు మహేంద్ర కుటుంబం కూడా పాల్గొన్నారు.ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ చేసిన జనసేన జిల్లా ఉపాధ్యక్షులు కుంటిమద్ది రెడ్డివారి జయరాం రెడ్డి





**అనంతపురం ప్రతినిధి: 03:** జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది రెడ్డివారి జయరాం రెడ్డి ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యులకు క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యులు ఆడవాల మంజునాథ్ ప్రవీణ్ కుమార్ బోయ సంధ్య కుమ్మర హరికృష్ణ,దాసరి హేమ్ చరణ్,సాకే సతీష్ కుమార్ రవీంద్ర,బండి ప్రవీణ్ కుమార్,విశ్వనాథన్ జనార్ధన జుతురు ఒబులేషు కర్ణుడు తదితరులు పాల్గొన్నారని లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు. తెలిపారు

## కార్యకర్తను పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**గాలివీడు ప్రతినిధి జూన్,3:** గాలివీడు మండలం అరవీడు గ్రామం బండక్రిం దపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త బుక్కపట్నం గిరి కాలికి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి పొందుంచున్నారు. మంగళవారం బుక్కపట్నం గిరిని స్థానిక నాయకులతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏడు వారాల ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు విడుదల చేయండిఆంధ్రప్రదేశ్ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్





**అనంతపురం : 03:** అనంతపూర్ జిల్లా నార్పల మండలం కేశేపల్లి గ్రామపం చాయతీలో ఉపాధి కూలీల సమస్యలు అడిగితెలుసుకోవడం జరిగింది ఉపాధి కూలీలందరూ 7 వారాలు బిల్లులు పెండింగ్ ఉండడం వెంటనే బిల్లులు చెల్లించాలని కోరుతున్నామని నార్పల మండలంలో వ్యవసాయ కార్మిక కూలీలు రెక్కాడితే డొక్కాడని కూలీలు మా జాబ్ కార్డు పై భార్యాభర్తల పై 100 రోజులుపూర్తి చేసుకున్న అటువంటి వాళ్ళందరికీ మరో ఒక అదనపుగా 100 రోజులు పని దినాలు.కల్పించాలనిఅడుగుతున్నారని నార్పల మండలం ఒక కరువు మండలముగా ప్రకటించడం అందరికీ తెలిసిందే కాని ఏ రైతు పనికి పిల్చని పరిస్థితులు దిక్కు దోచని పరిస్థితులలో కూలీలు ఉన్నారని వెంటనే కూలీలకు ఉపాధి పనులు కల్పించి ఆదుకో వాలని ఈ సందర్భంగా సిపిఎం అనుబంధం వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది

# యుద్ధాలు, సంక్షోభాల్లో అమాయక లేత పిల్లలు బలవుతున్నారా !

**(04 జూన్ "దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం" సందర్భంగా)**

యుద్ధాలు, సంక్షోభాల విష వలయంలో ప్రపంచ మానవాళి చిక్కుకొని సతమతం అవుతున్నది.యుద్ధాలతో అందమైన సహజ ప్రకృతి క్షణాల్లో శ్మశాన వాటికలుగా మారుతున్నాయి. యుద్ధాలు, సంక్షోభాలతో ప్రపంచ మానవాళి గాయపడడం, ప్రాణాలు కోల్పోవడం,ఆస్తి నష్టాలు, ఆర్థికంగా చితికి పోవడం, పర్యావరణ కాలుష్య కోరల్లో చిక్కుకొని పోవడం, అమాయక పిల్లలు సహితం ప్రాణాలు కోల్పోవడం లేదా గాయపడడం, పాఠశాలలు మూత పడడం, ఆరోగ్య సంరక్షణకు విఘాతం కలగం జరుగుతోంది. 2023లో ప్రపంచ నలుమూలల జరిగిన లాండ్‌మైన్స్, విస్పోట ఆయుధాలు పేలడంతో 11,649 మంది పిల్లలు మాత్రమే చనిపోవడం లేదా అంగవైకల్యాన్ని పొందడం జరిగింది. కాంగో, సొమాలియా, నైజీరియా లాంటి దేశాల్లో 8,655 మంది పిల్లలు సంక్షోభ వ్యవస్థలో వినియోగించబడడం, 4,356 మంది పిల్లలు బలవంతంగా అపహరించబడడం జరిగింది. అఫ్ఘానిస్థాన్, మియన్మార్, సూడాన్ లాంటి దేశాల సంక్షోభాల్లో 1,470 మంది పిల్లలు లౌంగిక వేధింపులకు గురి కావడం, 5,205 మంది మానవీయ సేవలకు దూరం కావడం జరిగింది.2021 - 23 మధ్య వివిధ సంక్షోభాల్లో 1,650 పాఠశాలలు/ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడం జరిగి పిల్లలు చదువులకు దూరం కావడంతో పాటు అనారోగ్యాలను మోయడం జరిగింది.

**దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం-2025:**

1982లో లెబనాన్ - పాలస్తీనా యుద్ధంలో అమఅయక పిల్లలు ఆహుతి కావడాన్ని తీవ్రంగా భావించిన ఐరాస ప్రతి ఏట 04 జూన్‌న "దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం" లేదా "ఇంటర్నేషనల్ జే ఆఫ్ ఇన్నోసెంట్ చిల్డ్రన్ విక్టిమ్స్ ఆఫ్ అగ్రెషన్" పాటించాలని సభ్య దేశాలకు సూచించడం జరిగింది. యుద్ధాలు, సంక్షోభాలు జరిగినపుడు అమాయక పిల్లలు శారీరక, మానసిక, భావోద్వేగ దురలవాట్ల గుప్పిట్లో చిక్కుతున్నారు. తాజా వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 536 మిలియన్ల పిల్లలు సంక్యోభ ప్రదేశాల్లో దుర్భర జీవితం గడపడం లేదా ప్రాణాలు కోల్పోయే అంచున నిలబడడం జరుగుతున్నది. దాదాపు 50 మిలియన్ల పిల్లలు ఇండ్లను కోల్పోయి శిబిరాల్లో గడుపుతుండడం, 200 మిలియన్ల పిల్లలు లౌంగిక హింసకు లోనవుతున్నారు. పాకిస్థాన్, ఈజిప్ట్, మొజాంబిక్, వియత్నామ్, అర్జెంటీనా, రష్యా, నైజీరియా, ఇండోనేషియా లాంటి దేశాల్లో పిల్లల భవిష్యత్తు అగమ్యగోచర దుస్థితికి చేరింది. దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం-2025 ఇతివృత్తంగా "శారీరక, మానసిక, భావోద్వేగ వేధింపుల బాధిత పిల్లల బాధను అర్థం చేసుకుందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

**యుద్ధ మంటల్లో అమాయక పిల్లల భవిష్యత్తు బుగ్గల పాలు:**

నేడు ఉక్రెయిన్ - రష్యా, ఇజ్రాయిల్ - పాలస్తీనా మధ్య భీకర పోరు జరుగుతోంది. 24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఏళ్ల తరబడి కొనసాగుతూ నేటికీ భీకరం స్థాయిలో కొనసాగుతున్నది. ఈ యుద్ధంలో రష్యాలో 2,23,000 మంది గాయపడడంతో పాటు అందులో 43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ పక్షాన 1,31,000 గాయపడడంతో పాటు అందులో 17,500 మంది మరణించడం జరిగింది. ఈ యుద్ధంలో 2,520 మంది పిల్లలు గాయపడడంతో పాటు అందులో 669 మంది అమాయక పిల్లలు మరణించారు. దీనికి తోడుగా ఉక్రెయిన్‌లో 1,600 పాఠశాలలు, 786 వైద్య కేంద్రాలు ధ్వంసం అయ్యాయి. దాదాపు 44 శాతం మంది పిల్లలు చదువులకు దూరంగా, ఆకలి చావుల మధ్య తాత్కాలిక శరణార్థి శిబిరాల్లో కాలం గడుపుతున్నారు. గాజాపై ఇజ్రాయిల్ దాడుల్లో దాదాపు 50,000 మంది పిల్లలు గాయపడడం లేదా మరణించడం జరిగింది. నేడు ఉక్రెయిన్, పాలస్తీనాల్లో ప్రజలు, ముఖ్యంగా పిల్లలు చావు నోట్‌లో తలపెట్టి కాలం గడపడం చూస్తున్నాం. యుద్ధాల్లో మానవీయత మంట గలుస్తోంది.యుద్ధ ప్రదేశాలు, సంక్షోభ ప్రాంతాల్లో మానవ హక్కులు మంటగలవడంతో పాటు పిల్లల నిండు నూరేళ్ల జీవితాలు చిన్నతనంలోనే చితికి పోతున్నాయి. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడంతో పిల్లల చదువులకు విఘాతం కలగడం, ఆరోగ్య కేంద్రాలు కొరవడడంతో రోగాల పాలు కావడం జరుగుతోంది. ఈ ప్రదేశాల పిల్లలను కాపాడడం, విద్య అవకాశాలు కొనసాగించడం, మరణాలకు అడ్డుకట్ట వేయడం, అంగవైకల్యం పొందడాన్ని నిరోధించడం, లౌంగిక హింసకు దూరంగా తగు చర్యలు తీసుకోవడం, అపహరించడాన్ని నిరోధించడం లాంటి చర్యలను తీసుకోవాలి, లేత పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేయాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## జూన్ 4వ తేదీన అనంతపురం బెంగళూరు రైలు ప్రారంభోత్సవం అనంత ఎంపీ అంబిక



**అనంతపురం ప్రతినిధి: 03:**అనంతపురం ప్రజల చిరకాల కోరిక అనంతపురం బెంగళూరు రైలు సేవకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపిందని. ఈ రైలు సేవ ఆమోదం మన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిరంతరం చేసిన కృషికి ఫలితంగా సాధ్యమైంది.ఈ నూతన రైలు సేవను జూన్ 4తేదీ బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు మన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అనంతపురం రైల్వే స్టేషన్లో ఘనంగా ప్రారంభించనున్నారు ఈ రైలు అనంతపురం నుండి ప్రతిరోజూ మధ్యాహ్నం 2:10 గంటలకు బెంగళూరుకు బయలుదేరుతుంది. ఈ సేవ రెండూ నగరాల మధ్య రవాణా సౌలభ్యాన్ని పెంచి, ప్రజలకు ప్రయాణంలో మరింత సౌకర్యాన్ని అందించనుందని ఈ రైలు ప్రారంభానికి కావలసిన అనుమతులు మంజూరు చేయడంలో సహకరించిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి వి. సొమ్మన్న కు అలాగే దక్షిణ మధ్య మరియు దక్షిణ పశ్చిమ రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌లకు ఎంపీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ అభివృద్ధి అనంతపురం ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌలభ్యం కల్పించడంతో పాటు ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడనుంది.ఎంపీ కార్యాలయం అనంతపురం సిబ్బంది తెలిపారు

## ఎమ్మెల్యే 25 లక్షలు సొంత నిధులతో గర్ల్స్ హైస్కూల్ అభివృద్ధి గత మాజీ మంత్రిని నాలుగేళ్లు అడుక్కున్న ఫలితం సూన్యం



**అనంతపురం ప్రతినిధి: 03:**అడిగిన నాలుగు రోజుల్లో ఎమ్మెల్యే అమిలినేని పనులు ప్రారంభించారని దటీజ్ ఎమ్మెల్యే అమిలినేని కోట వీధి కౌన్సిలర్ వెంకటేష్ మహాలక్ష్మి మాజీ ఎమ్మెల్యే,మంత్రి ఉషా శ్రీ కోట వీధిలోని ప్రభుత్వం గర్ల్ పాఠశాల మైదానం వర్షం వస్తే మోకాలు ఎత్తు నీరు నిలబడి అమ్మాయిలు చాలా ఇబ్బందులు పడుతున్నాం మైదానం కాస్త సరిచేయండి అని అడుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని అదే ప్రస్తుతం కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబుకు స్థానిక నాయకులు విద్యార్థుల తల్లితండ్రులతో కలిసి విన్నవించిన వెంటనే మరుక్షణమే స్పందించి ఖచ్చితంగా బాగు చేస్తామని హామీ ఇచ్చిన నాలుగు రోజుల్లో పనులు ప్రారంభించిన గొప్ప మనసున్న నాయకులు అమిలినేని సురేంద్ర బాబు అని కౌన్సిలర్ వెంకటేష్ లక్ష్మి అన్నారు. వారి సిబ్బందితో ఎంత సమయం పడుతుంది ఎంత ఖర్చు అవుతుందని అంచనా వేశారు.దాదాపు 25 లక్షలు కేటాయిస్తే విద్యార్థుల మైదానం బాగుపడుతుందని సిబ్బంది తెలిపారు.అందుకు బడ్జెట్ పాఠశాలకు సంబంధించి నిధులు లేవు. కాని అమ్మాయిలు చదువుల విషయంలో ఇబ్బందులు పడకూడదని ఆయన సొంత నిధులు 25 లక్షలు కేటాయించి పనులు నాలుగు రోజుల్లో మొదలు పెట్టిన గొప్ప నాయకుడు అమిలినేని సురేంద్ర బాబు వారికీ హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్న అన్నారు. నెల రోజుల లోపు ప్రభుత్వ బాలికల పాఠశాల మైదానం పూర్తిగా మారనుంది. విద్యార్థినుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు

# చంద్రబాబు.. హామీలు మాట ఏమిటి..?

**-రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోంది**
**- వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తల రక్తం తాగుతున్నారు**
**- మాఫియాలతో ప్రజలకు నరకం చూపిస్తున్నారు**
**- వెన్నుపోటు దినం సమాయత్తం సభలో నేతల వెల్లడి**





**చంద్రగిరి:**"ఎన్నికలకు ముందు మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి చంద్రబాబు..? ఎప్పుడు అమలు చేస్తారు..? మీరు అధికారంలోకి రావడానికి నోటికి వచ్చిన అబద్దాలన్నీ చెప్పారు.. ఇప్పుడు అమలు చేయమని అడిగితే గల్లా పెట్టెలో డబ్బులు లేవు అంటున్నారు..నీ పదవి కోసం ఎంత మందిని వెన్నుపోటు పొడుస్తావు..? నువ్వు చేసిన మోసం.. నయవంచనను ప్రజలకు చెప్పాలనే జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినంను నిర్వహించదలిచాం.. చంద్రగిరి నియోజక వర్గ పార్టీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో జరిగే ఆ నిరసనలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా." అంటూ ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.చంద్రగిరి మండలం లోని వైఎస్ఎంఆర్ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంకు భూమనతో పాటు చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం పార్టీ పరిశీలకులు చావా రాజశేఖర్‌రెడ్డిలు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ముందుగా చావా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు అవుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగం చంద్రగిరి నుంచే ప్రారంభమైనట్టుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై భౌతిక దాడులు, ఆస్తుల విధ్వంసం చంద్రగిరి నుంచే మొదలు పెట్టారన్నారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన రోజు నుంచే విధ్వంసం సృష్టించారన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు సంక్షేమం దూరమై సమస్యలు దగ్గర అవుతున్నాయని విమర్శించారు.అనంతరం భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఇచ్చిన ఆదేశాలు మేరకు రేపు జరిగే 'వెన్నుపోటు దినం'ను ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించి విజయవంతం చేయాలన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ క్యాడర్ ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు.ఈ సమావేశంకు వచ్చిన ప్రతి ఒక్కరు ఇద్దరు వ్యక్తులను తీసుకువస్తే చంద్రగిరిలో జరిగే వెన్నుపోటు దినం నిరసన అదరహో అనిపిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం అంద కుండా అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. మీడియా సంస్థలను తమ చేతుల్లో పెట్టుకుని నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపిం చారు.చంద్రగిరి కేంద్రంగా జరిగే ఈ నిరసన రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా విజయవంతం కావాలని, ఆ రకంగా చేయాలని విజ్ఞప్తి చేశారు.

**చంద్రగిరిలో మాఫియా రాజ్యమేలుతోంది..**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై లోతుగా పరిశీలిస్తే ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడమే కాదు.. మాఫియాను పెంచి పోషిస్తూ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆరోపించారు. నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు చొప్పున ప్రతి నెలా నిరుద్యోగ యువతకు ఇస్తామని యువగళం పాదయాత్రకు వచ్చిన అప్పటి మాజీ మంత్రి నారా లోకేష్ మాట ఇచ్చారన్నారు. ఎంత మందికి ఇచ్చారు..? ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. ఉచిత బస్సు తుస్సు మనిపించారని.. ఒక్కొక్కసారి ఒక్కో మంత్రి మీడియా ముందుకు వచ్చి ఉగాది నుంచి ఇస్తాం.. దీపావళికి అమలు చేస్తాం.. సంక్రాంతి నుంచి అమలు చేస్తాం అని ఉత్తుత్తి మాటలు చెబుతున్నారని, పండుగలు అయితే పోతూనే వున్నాయి కానీ ఉచిత బస్సు మాత్రం రాలేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో పాఠశాలలను కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేస్తే ప్రస్తుతం నిర్వీర్యం చేశారన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే నాని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని, మట్టి మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, మైనింగ్ మాఫియా, భూ మాఫియాలను పెంచి పోషిస్తూ పల్లెల్లో భయానక వాతావరణం కల్పించారన్నారు. గత ప్రభుత్వంలో తుడా నిధులతో ప్రారంభమైన అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేసుకోవడమే తప్ప కూటమి ప్రభుత్వంలో ఒక్క రూపాయి అయినా తెచ్చి చంద్రగిరిని అభివృద్ధి చేశారా..?ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి వచ్చిన పార్టీ ముఖ్యనేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ పార్టీ నేతలు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## తాడిపత్రి నియోజకవర్గంలో అడుగుపెట్టనీయం



**యాడికి జూన్ 3:** నేడు వెన్నుపోటు ర్యాలీ లో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అడుగుపెట్టనివ్వమని టిడిపి కౌన్సిలర్ మల్లికార్జున అన్నారు జరిగే వెన్నుపోటు కార్యక్రమంలో కార్యకర్తలు మీరు ఎంతో బాధ్యతగా చేసుకుంటారా చేసుకోండి అంతేగాని పెద్దారెడ్డిని మాత్రం ఈ నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వం అని అన్నారు వైసిపి హయాంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ను పెద్దారెడ్డి ఎంతో శోభ పెట్టారు అంతేకాకుండా పెద్దారెడ్డి వస్తే ఫ్యాక్షన్ మళ్ళీ మొదలు పెడతానని అన్నాడు అందుకని మేము పెద్దారెడ్డి ని నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వం అని అన్నారు టిడిపి కౌన్సిలర్ మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు తాడపత్రి నియోజకవర్గంలో టిడిపి విజయోత్సవ ర్యాలీ జరుగుతుందన్నారు మేము అందరం పాల్గొంటాం అలాగే మీరు కూడా ఏదో వెన్నుపోటు అనే కార్యక్రమం చేసుకుంటున్నారు కార్యకర్తలు చేసుకోండి అంతేకానీ మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని మాత్రం అడుగుపెట్టనివ్వం మల్లికార్జున తెలిపారు

# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, జూన్3:** ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే తీవ్ర చర్యలు తప్పవని సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి.పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి కార్యకలాపాల సమీక్షా సమావేశం మంగళవారం సీతాఫల్ మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. వర్షా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బక్రీద్ పర్వ దిన ఏర్పాట్లు, స్కూళ్ల రీఓపెన్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, టాక్స్, హౌసింగ్ సమస్యలు, ఇతరత్రా అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత ఎదురుకావడం శోచనీయమని తెలిపారు. నిధుల కేటాయింపుతో నిమిత్తం లేని అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నాలా పూడిక తీసివేతను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని మునిసిపల్ డివిజన్లలో అత్యవసర బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అపాయకరంగా నిలిచిన విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని, వివిధ ప్రదేశాల్లో చెట్ల కొమ్మల వల్ల ఇబ్బందులు తలెత్తకుండా వాటిని తొలగించాలన్నారు. అడ్డగుట్ట, లాలాపేట, ఎరుకల బస్తీ ఫంక్షన్ హాల్స్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, స్విమింగ్ పూల్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.లాలాపేటలో రోడ్డు విస్తరణను పూర్తి



చేసినప్పటికీ స్తంభాల తొలగింపు, ఇతరత్రా పనులు చేపట్టని కారణంగా విస్తరించిన ప్రయోజనం నెరవేరడం లేదని పద్మారావు గౌడ్ తెలిపారు. చంద్రబాబు నగర్, పాండవ బస్తీ, శాస్త్రి నగర్, లంబాడి బస్తీ, మంగర్ బస్తీ ప్రాంతాల్లో ప్రభుత్వ ఇళ్ళు శిధిలావస్థకు చేరిన పరిస్థితి ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని అన్నారు. సుబాష్ చంద్రబోస్ నగర్, దోభీ ఘాట్ లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు వెంటనే పూర్తి చేయాలని, సాయి నగర్ లో నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం అర్హులైన దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. మేడి బావి నివాసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. కొత్త వార్డు కార్యాలయం నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణం, లాలాగూడ లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌కు విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని సూచించారు.ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు అంశంలో త్వరితగతిన ఏర్పాట్లు జరపాలని, శాస్త్రి నగర్ లో రుద్ర వీణ సంస్థ అభ్యర్థనకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్, సేవ లాల్ మహారాజ్ భవనం నిర్మాణానికి ఏర్పాట్లు జరపాలని కోరారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు ప్రజలకు అందుబాటులో నిలవాలని పద్మారావు గౌడ్ సూచించారు. వివిధ విభాగాల మధ్య తమ కార్యాలయం ద్వారా నిర్వహించే సమన్వయ వాట్సాప్ గ్రూప్ సందేశాలకు వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు.డిప్యూటీ కమీషనర్ సుభాష్ రావు.. మాట్లాడుతూ.. సికింద్రాబాద్ పరిధిలో అభివృద్ధి కార్యకలాపాలు వేగంగా జరుగుతున్నాయని, అన్ని విభాగాల మధ్య సమన్వయం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎస్ఈ ఆశాలత మాట్లాడుతూ.. వర్షా కాలంలో ఎటు వంటి సమస్యలు ఎదురు కాకుండా జాగ్రత్తలు పాటిస్తున్నామన్నారు. నిధుల కేటాయింపునకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి

**కందుకూరు జూన్ 3:** భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఎంతో దోహదపడతాయని కందుకూర్ డివిజన్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలో దెబ్బడగూడ బాచుపల్లిలో, రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. దెబ్బడగూడలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి పాల్గొని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 20వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు కొనసాగుతాయని వివరించారు. గ్రామంలో స్మశాన వాటిక స్థలం మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ జంగయ్య కోరారు. కనీసం ఆరు ఎకరాల భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని పరిశీలిస్తామని జగదీశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.బాచుపల్లి లోభూ భారతితో ప్రజలకు మేలు జరుగుతుందని



మార్కెట్ చైర్మన్ కృష్ణా నాయక్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, తహసీల్దారు గోపాల్, మాజీ జడ్పిటీసీలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి,అందుగుల సత్యనారాయణతో కలసి మాట్లాడుతూ.. భూభారతి ద్వారా భూముల పాలనను మరింత పారదర్శకత కోసం భూసవ ుస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందని అన్నారు.

# లఢక్ లో 85 శాతం ఉద్యోగాలు స్థానికులకే.. కేంద్రం కీలక ప్రకటన

**లఢక్** కేంద్రపాలిత ప్రాంతమైన లఢక్‌లో నివసిస్తున్న ప్రజల భాష, సంస్కృతి, రాజ్యాంగ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారి స్థానికత, రిజర్వేషన్ల అంశంపై అధికారిక ప్రకటన చేసింది. అక్కడ 85 శాతం ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వాలని నిర్ణయించింది. 15 ఏళ్లకు మించి ఆ ప్రాంతంలో నివసిస్తున్నవారు, కనీసం 7 ఏళ్లపాటు అక్కడ చదువుకొని, 10 లేదా 12వ తరగతి పరీక్షలకు హాజరై ఉంటే స్థానికులుగా గుర్తించాలని నిర్ణయించింది.అంతేకాకుండా లఢక్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో మూడులో ఒక వంతు సీట్లు మహిళలకే కేటాయించనున్నారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి రానున్నాయి. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్-370ని 2019లో రద్దు చేసిన




తర్వాత.. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించారు. జమ్ముకశ్మీర్, లఢక్ రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ఏర్పడ్డాయి. ఈ క్రమంలో తమ భాష, సంస్కృతి, హక్కుల పరిరక్షణ కోసం స్థానికంగా నిరసనలు జరుగుతున్నాయి.దాంతో స్థానికుల ప్రయోజనాలు లక్ష్యంగా కేంద్రం తాజా నిర్ణయం తీసుకుంది. లఢక్ ప్రజల స్థానికత నిర్ధారణకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ నేతృత్వంలో 2023 జనవరిలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ఈ బృందం స్థానికుల సమస్యలను తెలుసుకొని ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేసింది. మరోవైపు ఇవే డిమాండ్లపై పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా 2024 అక్టోబర్‌లో ఢిల్లీలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టింది.

## ప్రతీ రైతుకు క్వాలిటీ విత్తనాలు పంపిణీ చేయాలి : వ్యవసాయాధికారి చంద్రకళ

**కీసర, జూన్ 3** ప్రతీ రైతుకు క్వాలిటీ విత్తనాలను పంపిణీ చేయాలని జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ తెలిపారు. కీసరలోని రైతు వేదికలో నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో క్వాలిటీ విత్తనాలను పంపిణీ చేశారు. ప్రతీ గ్రామంలో ముగ్గురు రైతులను ఎంపిక చేసి వారికి నాణ్యమైన మూల విత్తనం పంపిణీ చేయడం జరిగింది.క్యూసేవ్ కార్యక్రమంలో భాగంగా రకం 10 కిలోల బ్యాగ్‌ను పంపిణీ చేశారు. కీసర రైతు వేదికలో రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని కీసర రైతులు వీడియో కాన్ఫరెన్స్ రైతు నేస్తం ద్వారా వీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పజేజేఏయూ వ్యవసాయ శాస్త్రవేత్త శివాణి, ఏడీఏ వెంకట్రాంరెడ్డి, కీసర



మండల వ్యవసాయాధికారి మాధవిలత, ఏఓ కృష్ణవేణి, ఏఈఓలు వందన, రాజ్‌కుమార్, కీసర ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేణుగోపాల్‌తోపాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ა పాల్గొన్నారు.

# టీడీపీ మాజీ మంత్రి నా ఆస్తి కబ్జా చేశాడు ఎన్నారై నేత మురళీమోహన్ ఆవేదన

**ఖైరతాబాద్, జూన్ 3 :** ఏపీ టీడీపీ మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, అతని అనుచరులు తన ఆస్తిని కబ్జా చేశారని ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ సభ్యుడు రావి మురళీ మోహన్ ఆరోపించారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఏపీలోని చిలకలూరిపేటలో తనకు సాయికార్తీక్ సిటీ సెంటర్ పేరుతో షాపింగ్ కాంప్లెక్స్ ఉందని తెలిపారు. సదరు కాంప్లెక్స్‌లో రెండు థియేటర్లు, ఫంక్షన్ హాళ్లు, రెండు అంతస్తుల వాణిజ్య సముదాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. వాటి విలువ సుమారు రూ.69 కోట్ల ఉంటుందని చెప్పారు.ఉద్యోగరీత్యా తాను 20 సంవత్సరాలుగా అమెరికాలోని ఫ్లోరిడాలో నివాసం ఉంటున్నానని మురళీమోహన్ తెలిపారు. గత పది నెలల క్రితం ఏపీకి చెందిన మాజీ మంత్రి టీడీపీ నేత పత్తిపాటి పుల్లారావు, అతని అనుచరులు తన షాపింగ్ కాంప్లెక్స్ మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారని తెలిపారు. తన తండ్రి కందిమల్ల




అంజిబాబు అనే వ్యక్తి వద్ద రూ.97లక్షల రుణం తీసుకున్నాడని ఆరోపిస్తూ తన ఆస్తులను కబ్జాదారులు ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. నిజంగానే రుణం తీసుకుంటే తాను మొత్తం చెల్లిస్తానని చెప్పారు. రుణం పేరుతో తన ఆస్తిని కబ్జా చేస్తున్నారని, వారికి మాజీ మంత్రి పత్తిపుల్లారావు సహకారం ఉందన్నారు. ఈ విషయంపై అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు పెట్టడం లేదని, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. తన ఆస్తులను కబ్జా చేసిన వ్యక్తులందరూ టీడీపీ పార్టీయే కావడంతో సరైన చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. తనకు టీడీపీతో 37 సంవత్సరాల అనుబంధం లేదని, ఆ పార్టీ ఎన్ఆర్ఐ సెల్‌కు తాను సభ్యుడిగా ఉన్నానని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

# మహిళపై కక్షతో సోషల్ మీడియాలో నగ్న చిత్రాలు వ్యక్తి అరెస్ట్

**ఒడిశా** ఇద్దరూ సహజీవనం చేశారు. భర్తాభార్యల్లాజీవించారు. ఆ తర్వాత ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. దాంతో ఆమె అతడి నుంచి దూరంగా వెళ్లిపోయింది. ఇది భరించలేకపోయిన అతడు ఆమె నగ్న చిత్రాలను సోషల్ మీడియా లో పెట్టాడు. దాంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు వివరాల్లోకి వెళ్తే.. ఒడిశా రాష్ట్రం కేంద్రపార జిల్లాకు చెందిన ఓ వ్యక్తి ప్రభుత్వ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న ఒక మహిళతో సహజీవనం చేశాడు. కొన్నాళ్ల తర్వాత ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె అతడి నుంచి దూరంగా వెళ్లిపోయింది. ఆ ఎడబాటును భరించలేకపోయిన అతడు ఆమెపై కక్ష సాధించడం కోసం నగ్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు.దాంతో బాధిత



మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని కోర్టులో హాజరుపర్చగా జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ముందస్తు బెయిల్ కోసం అతడు పెట్టుకున్న దరఖాస్తును తోసిపుచ్చింది.

# జన హృదయ నేత.. అందుకో మా హృదయ పూర్వక వందనం.

**సిద్దిపేట** జన హృదయ నేత.. ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకుడు సిద్దిపేట ప్రజల కుటుంబ నేత మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పుట్టినరోజు సందర్భంగా యావత్ సిద్దిపేట నియోజకవర్గంలో పల్లె నుండి పట్టణం వరకు ప్రతి వాడ.. ప్రతి గల్లీలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.సిద్దిపేట అంటే హరీష్ రావు.. హరీష్ రావు అంటే సిద్దిపేట అభివృద్ధి.. అన్న అంటే నేను ఉన్న అని.. ఆపద వస్తే అపద్బాందవునిలా నిత్యం ప్రజల మధ్యే ఉంటు ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకులు హరీష్ రావు అంటూ గుండె నిండా ప్రేమతో, నిండు మనసుతో గొప్ప అభిమానాన్ని చాటుకున్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ప్రజలు కొలహాలంగా ఉత్సాహంగా జన నేత జన్మదినోత్సవాలు జరుపుకున్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అతిక్ ఫౌండేషన్, బిఆర్ఆర్ ఫౌండేషన్



ఆధ్వర్యంలో, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో కాళ్ళకుంట కాలనీ, పాత బస్టాండ్, నర్సాపూర్ చౌరస్తా, అయిత పురుషోత్తం ఆధ్వర్యంలో బురుజు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్స్ బ్రహ్మం, శ్రీకాంత్ గౌడ్, మనీదీప్ ఆధ్వర్యంలో లాల్ కమాన్ వద్ద రక్త దాన శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అదే విధంగా గణేష్ నగర్ వేప చెట్టు వద్ద కౌన్సిలర్ ప్రవీణ్, విక్టరీ థియేటర్ చౌరస్తా వద్ద కౌన్సిలర్ సాయన్న గారి సుందర్, లిఖిత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, ప్రముఖ వ్యాపార వేత్త, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నందిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద, గణేష్ నగర్ హనుమాన్ దేవాలయం, రావి చెట్టు హనుమాన్ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్స్ తదితర కార్యక్రమాలు చేసి అభిమాన నాయకుడు హరీష్ రావు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని ప్రజా సేవలో నిండు నూరేళు వర్ధిల్లాలని సిద్దిపేట ప్రజానీకం ప్రార్థించారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకే డబుల్ బెడ్రూం కేటాయించేలా కుట్రలు.. మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లిన మల్లారెడ్డి

**మేడ్చల్, జూన్3** అర్హులైన వారికి కాకుండా తమ కార్యకర్తలకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించేలా అధికారులపై కాంగ్రెస్ నాయకులు ఒత్తిడి తీసుకొస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతాప సింగారంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించేలా చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని మాజీ మంత్రి మల్లారెడ్డిని విజ్ఞప్తిచేశారు. గతంలో డబుల్ బెడ్రూం కేటాయించేలా తమ పేర్లతో జాబితా సిద్ధం కాగా, ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు తమ వారితో కొత్త జాబితాను సిద్ధం చేశారని తెలిపారు. కాగా, వారికి అండగా నిలబడిన మాజీ మంత్రి మల్లారెడ్డి.. అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు అందేవరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించకుంటే



బాధితులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.బాధితుల విజ్ఞప్తి మేరకు మేడ్చల్ జిల్లాలో జరుగుతున్న కుట్రను ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి మాజీ మంత్రి మల్లారెడ్డి తీసుకెళ్లారు. అర్హులైన వారికి కాకుండా ఇతరులకు కేటాయించి సొమ్ము చేసుకునేందుకు జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని మంత్రికి వివరించారు. అర్హులకే డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించే విధంగా చూడాలని కోరారు.

# నిర్లక్ష్యం వల్ల నిరాశ మిగిల్చిన ఆవిర్భావ వేడుకలు

**రామవరం, జూన్ 3 :** తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సింగరేణి కొత్తగూడెం ఏరియాలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు వచ్చిన ప్రజలకు నిరాశే మిగిలింది. కన్వీనర్‌గా జీవి కోటిరెడ్డి ఆధ్వర్యంలో గత పది రోజులుగా వేడుకలకు సంబంధించి సమీక్షా సమావేశాలు జరిగాయి. వేడుకలను ఘనంగా నిర్వహించాలని పేర్కొంటూ, కార్యక్రమాల నిర్వహణపై ఏరియాలోని అధికారులకు ఆయన దిశ నిర్దేశం చేశారు.వేడుకల్లో భాగంగా సేవ మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఉదయం నిర్వహించిన కార్యక్రమాలు సజావుగా, సాఫీగా సాగాయి. ఆటోకు మైక్ కట్టుకుని ప్రచారం చేయడంతో రాత్రి నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు రుద్రంపూర్, గౌతమ్‌పూర్, ధన్బాద్, మాయాబజార్, రామవరం, త్రీ ఇంక్లైన్, 4 ఇంక్లైన్, పెనగడప రాంపురం పంచాయతీల నుండి ప్రజలు రుద్రంపూర్ ప్రగతివనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతుండగా ఒక్కసారిగా వర్షం పడడంతో అంతా రసాభాసగా మారిపోయింది. గతేడాది ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఇదే పరిస్థితి ఎదురైంది. దీనిని దృష్టిలో పెట్టుకుని సభ నిర్వహించే ప్రాంతంలో వేసిన పెండల్స్ (టెంటు మాదిరి) పైన వాటర్ ప్రూఫ్ కవర్‌ను కప్పకపోవడంతో వేడుకలను తిలకించేందుకు వచ్చిన చిన్నా, పెద్దా, మహిళలు, వృద్ధులు వర్షంలో తడిసిపోవాల్సి వచ్చింది. ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు దంపతులు గొడుగును చేత పట్టుకొని కార్యక్రమాలను వీక్షించారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.గతంలో జరిగిన పొరపాటును సరిచేసుకోకపోవడం, కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో వీక్షకులంతా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇప్పటికైనా అధికారులు దీనిని ఒక పాఠంగా స్వీకరించి భవిష్యత్‌లో ఇలాంటి తప్పిదాలు మరలా జరగకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు అంటున్నారు.

## అంబేద్కర్ వర్సిటీలో ఎంబీఏ హాస్పిటల్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సులు

**బంజారాహిల్స్, జూన్ 3:** డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎంబీఏ హాస్పిటల్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ (హెచ్‌హెచ్‌సీఎమ్) కోర్సును అందించడానికి నగరానికి చెందిన మూడు విద్యాసంస్థలతో అంబేద్కర్ వర్సిటీ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా. బీఆర్‌అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.ఘంటా చక్రపాణి సమక్షంలో అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్, కిమ్స్ ఎడ్యుకేషన్ సొసైటీ, దారుస్సలాం ఎడ్యుకేషన్ ట్రస్ట్ విద్యాసంస్థలతో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్



ప్రొ.ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. కార్పొరేట్ వైద్యరంగంలో అనేక మార్పులు వస్తున్న తరుణంలో బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సులో భాగంగా హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సును అందించడంతో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కోర్సులను అందించేందుకు గతంలో ఉన్న ఒప్పందాన్ని ప్రస్తుతం పునరుద్ధరిస్తున్నామని తెలిపారు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ 2025 విజేత కన్నీటితో కూడిన

# అపూర్వ విజయం!

**అహ్మదాబాద్, జూన్ 3, 2025:** భారతీయ క్రికెట్ అభిమానుల గుండెల్లో నిండుగా నిలిచిన కల "ఈ సారి కప్ మాదే!" అనే నినాదం 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత నిజమైంది. ఈ గెలుపుతో ఓ జట్టు కాదు%ళా% ఓ తరం ఆనందంతో ఉప్పొంగిపోయింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో మంగళవారం రాత్రి జరిగిన ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సంచలన విజయం సాధించి, ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించి, ఎట్టకేలకు తమ చిరకాల కలను నిజం చేసుకుని చరిత్ర సృష్టించింది. ఉత్కంఠగా సాగిన ఈ తుది పోరులో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి, అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ విజయం కేవలం ఒక ట్రోఫీ కాదు, అంకితభావం, పట్టుదల, నమ్మకం, మరియు ఎన్నటికీ వదులుకోని స్ఫూర్తికి నిదర్శనం.




**18 ఏళ్ల స్వప్నం.. నెరవేరిన వేళ!**

"ఈ సాలా కప్ నమ్దే" (ఈసారి కప్ మనదే) ఈ నినాదం గత 18 సీజన్‌లుగా అభిమానుల గుండెల్లో ప్రతిధ్వనిస్తూ వచ్చింది. ప్రతీసారీ ఆశలు చిగురించడం, ఆ తర్వాత నిరాశగా ముగియడం వారికి అలవాటుగా మారింది. మూడుసార్లు ఫైనల్స్‌కు చేరినా, కప్ గెలవలేకపోయింది. కానీ, ఈసారి కథ వేరు. కెప్టెన్ రజత్ పాటిదార్ నేతృత్వంలో, విరాట్ కోహ్లీ అండదండలతో, జట్టు సమిష్టిగా రాణించి అద్భుత విజయం సాధించింది. ఈ విజయం కేవలం జట్టుదే కాదు, దశాబ్ద కాలంగా తమ కల కోసం ఎదురుచూస్తున్న కోట్లాది మంది అభిమానులది. ముఖ్యంగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో 18 ఏళ్లుగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్న విరాట్ కోహ్లీకి ఈ విజయం మరింత ప్రత్యేకం. మ్యాచ్ గెలిచిన అనంతరం విరాట్ కోహ్లీ భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకోవడం చూసి యావత్ క్రికెట్ ప్రపంచం సైతం చలించిపోయింది.


**మ్యాచ్ ఎలా సాగింది?**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 35 బంతుల్లో 43 పరుగులు చేసి జట్టుకు పటిష్టమైన పునాది వేశాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ (26), మయాంక్ అగర్వాల్ (24), జిదేశ్ శర్మ (24), లియామ్ లివింగ్‌స్టన్ (25) విలువైన పరుగులు జోడించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, కైల్ జామిసన్ చెరో 3 వికెట్లు పడగొట్టి ని 200 లోపు కట్టడి చేశారు.

191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ నిలకడగా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు ప్రియాంష్ ఆర్య (24), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (26) శుభారంభం ఇచ్చినా, తర్వాత వచ్చిన బ్యాటర్లు తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరారు. అయితే, శశాంక్ సింగ్ (61 పరుగులు, 30 బంతుల్లో) అసాధారణ పోరాట పటిమను ప్రదర్శించాడు. మూడు సిక్సర్లు, ఆరు ఫోర్లతో విధ్వంసం సృష్టించి జట్టును గెలిపించేందుకు చివరి వరకు ప్రయత్నించాడు. కానీ, బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి, పంజాబ్ కింగ్స్‌ను 184 పరుగులకే కట్టడి చేశారు. బౌలర్లలో కృనాల్ పాండ్యా 2 వికెట్లు, భువనేశ్వర్ కుమార్ 2 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. కృనాల్ పాండ్యా తన నాలుగు ఓవర్లలో కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లు తీసి, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు.

**చరిత్రలో నిలిచిపోయే విజయానికి కారణాలు:**

౨ సమిష్టి ప్రదర్శన: ఈ సీజన్‌లో కేవలం కొందరి ఆటగాళ్లపై ఆధారపడలేదు. ప్రతీ మ్యాచ్‌లోనూ ఒక్కొక్కరు రాణించారు. బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో నిలిచినా, మిగతా బ్యాటర్లు కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. బౌలింగ్‌లో జోష్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్, కృనాల్ పాండ్యా, యష్ దయాల్ అద్భుతంగా రాణించారు.



- **కొత్త కెప్టెన్సీ:** రజత్ పాటిదార్ సారథ్యం జట్టుకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. క్లిష్ట పరిస్థితుల్లోనూ జట్టును సమర్థవంతంగా నడిపించి విజయం సాధించాడు.
- **కోహ్లీ అంకితభావం:** తన చిరకాల కల కోసం విరాట్ కోహ్లీ కనబరిచిన అంకితభావం అపారమైనది. బ్యాటింగ్‌లో రాణించడమే కాకుండా, మైదానంలో తన ఎనర్జీతో జట్టును ముందుండి నడిపించాడు.
- **అభిమానుల మద్దతు:** "ఫ్యాన్స్ ఆర్సీబీకి ఆత్మ" అనడంలో అతిశయోక్తి లేదు. ఎన్ని ఓటములు ఎదురైనా, ట్రోఫీ గెలవకపోయినా, వారి మద్దతు ఏ మాత్రం తగ్గలేదు. "ఈ సాలా కప్ నమ్దే" నినాదాన్ని బలంగా విశ్వసించారు. వారి ఆకాంక్షే ఈ విజయాన్ని సాధించేలా చేసింది.

**బెంగళూరులో పండుగ వాతావరణం:**

విజయం సాధించగానే బెంగళూరు నగరం సంబరాల్లో మునిగిపోయింది. బాణాసంచా వెలుగులు, అభిమానుల కేరింతలతో నగరం ఎరుపు రంగులో మెరిసిపోయింది. వీధుల్లో వేలాది మంది అభిమానులు గుమిగూడి నృత్యాలు చేస్తూ, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలోనూ విజయం ట్రెండింగ్ అయ్యింది. ప్రముఖ సెలబ్రిటీలు, క్రీడాకారులు కి శుభాకాంక్షలు తెలిపారు.


మొత్తంగా, ఐపీఎల్ 2025 విజయం కేవలం ఒక క్రికెట్ గెలుపు కాదు. అది 18 ఏళ్ల పట్టుదల, కష్టానికి దక్కిన ఫలితం. క్రీడల్లో నమ్మకం, అంకితభావం ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించిన అపూర్వ విజయం. ఈ విజయం అభిమానుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది. "ఈ సాలా కప్ నమ్దే" ఇప్పుడు ఒక నిజం.

## కార్ల్‌సన్‌కు గుకేశ్ షాక్



స్టావెంజర్: నార్వే చెస్ స్టార్ మాగ్నస్ కార్ల్‌సన్‌కు భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ దిమ్మతిరిగే షాక్ ఇచ్చాడు. నార్వే చెస్ టోర్నీలో భాగంగా సోమవారం జరిగిన రౌండ్-6 పోరులో గుకేశ్..కార్ల్‌సన్‌ను మట్టికరిపించాడు. ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన పోరులో కార్ల్‌సన్ చేసిన తప్పిదాన్ని తనకు అనుకూలంగా మలుచుకున్న ప్రపంచ చాంపియన్ గుకేశ్ చిరస్మరణీయ విజయం సాధించాడు. గుకేశ్‌కు గేమ్ చేజార్చుకున్న ఒత్తిడిలో బల్లపై బలంగా గుద్ది కార్ల్‌సన్ తన కోపాన్ని ప్రదర్శించగా, గుకేశ్ విజయాన్ని ఆస్వాదిస్తూ కనిపించాడు. మరో వైపు అర్జున్..వీ యి(చైనా)పై, వైశాలి..హంపిపై గెలిచి ముందంజ వేశారు.

## ఇంగ్లండ్ వేదికగా టీ20 వరల్డ్ కప్.. ఫైనల్ మ్యాచ్ ఎక్కడంటే..!




మహిళల టీ20 వరల్డ్ కప్ 2026 షెడ్యూల్ వచ్చేసింది. ఇంగ్లండ్‌ఆతిథ్యం ఇవ్వనున్న ఈ టోర్నీ తేదీలను సోమవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (%×జజ%) వెల్లడించింది. వచ్చే ఏడాది జూన్ 12న మెగా టోర్నీ మొదలవుతుందని.. జూలై 5న ముగుస్తుందని తెలిపింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా తొలి మ్యాచ్ జరుగనుండగా.. ఓవల్ మైదానంలో సెమీ ఫైనల్స్ నిర్వహించనున్నారు. జూలై 5న లార్డ్స్‌లో ఫైనల్ పోరు ఉండనుంది. ప్రస్తుతానికి పొట్టి ప్రపంచ కప్ పోటీలకు భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఆతిథ్య ఇంగ్లండ్ అర్హత సాధించాయి. మరో నాలుగు బెర్తులు టీ20 వరల్డ్ కప్ క్వాలిఫయర్ 2025 మ్యాచ్‌ల ఆధారంగా ఖరారు అవుతాయి. తో పాటు ఐదు జట్లు టైటిల్ కోసం పోటీపడనున్నాయి. మొత్తం 33 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.

## రెండోరోజూ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..! అమ్మకాల ఒత్తిడితో డౌన్..!


వారంలో రెండోరోజైన మంగళవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. గ్లోబల్ మార్కెట్‌లో సానుకూల ప్రవనాలతో మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. రియాల్టీ మినహా అన్నిరంగాల్లో అమ్మకాలు కనిపించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 81,492.50 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సూచీలు నష్టాల్లోకి జారుకుతున్నాయి. ఇంట్రాడేలో 81,774.23 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,575.09 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. చివరగా 636.24 పాయింట్లు పతనమై.. 80,737.51 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 174.10 పాయింట్ల నష్టంతో 24,542.50 పాయింట్ల వద్ద ముగిసింది. మార్కెట్‌లో దాదాపు 1,701 షేర్లు లాభపడగా.. 2,148 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం తగ్గింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. రియాల్టీ ఇండెక్స్ ఒకశాతం పెరిగింది.

## ఆర్‌సీబీకి గుడ్‌న్యూస్ ఫైనల్‌కు ముందు జట్టుతో చేరిన విధ్వంసక ఓపెనర్..!

అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో మంగళవారం ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ జరుగనున్నది. పంజాబ్ కింగ్స్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనున్నది. ఈ మ్యాచ్‌కు ముందు ఓపెనర్ ఫిల్ సాల్ట్ జట్టుతో చేరాడు. పంజాబ్‌తో జరిగిన క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత ఫిల్ సాల్ట్ ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయాడు. తన భార్య తొలిబిడ్డకు జన్మనివ్వడంతో స్వదేశానికి వెళ్లాడు. తిరిగి మంగళవారం వేకువ జామున 3 గంటల సమయంలో తిరిగి జట్టుతో చేరాడు. మ్యాచ్‌కు కొద్దిగంటల ముందు విధ్వంసకర ఓపెనర్ ఫిల్ సాల్ట్ చేరడంతో జట్టు బలం పెరిగింది. ఫిల్ సాల్ట్ ఈ సీజన్‌లో ఆర్‌సీబీ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. విరాట్‌తో కలిసి స్కోర్ బోర్డును పరుగులెత్తించాడు. క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో జట్టును ఫైనల్‌కు చేరాడు. ఫైనల్ మ్యాచ్‌కు అందుబాటులో ఉండడని వార్తలు వచ్చాయి. సోమవారం జరిగిన జట్టు ప్రాక్టీస్ సెషన్‌కు సైతం దూరమయ్యాడు. ఫైనల్‌కు కొద్దిగంటల ముందు అహ్మదాబాద్‌కు చేరడంతో జట్టులో ఉత్సాహం నెలకొన్నది. ఫిల్ సాల్ట్ ఈ సీజన్‌లో ఆర్‌సీబీ తరఫున మెరుగ్గా రాణించాడు. ఇప్పటి వరకు 12 మ్యాచుల్లో 35.18 సగటు 175.90 స్ట్రయిక్ రేట్‌తో 387 పరుగులు చేశాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫయర్-1లో పంజాబ్‌పై 27 బంతుల్లో 6 ఫోర్లు, మూడు సిక్సర్లతో అజేయంగా 56 పరుగులు చేశాడు. పంజాబ్ నిర్దేశించిన 102 పరుగుల లక్ష్యాన్ని ఎనిమిది వికెట్లు, 60 బంతులు మిగిలి ఉండగానే గెలువడంలో కీలకపాత్ర పోషించాడు. ఇక ఈ మ్యాచ్‌కు టిమ్ డేవిడ్ దూరవ ుయ్యే అవకాశం ఉంది. లక్నోలోని ఎకానాలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో గాయపడ్డాడు. ప్రస్తుతం గాయం నుంచి కోలుకోలేదు. దాంతో మ్యాచ్‌కు దూరం కానున్నాడు. టిమ్ డేవిడ్ స్థానంలో లియామ్ లివింగ్ స్టోన్ తుదిజట్టులోకి వచ్చే అవకాశం ఉన్నది. లేకపోతే న్యూజిలాండ్‌కు చెందిన ఆటగాడు టిమ్ సీఫెర్ట్‌ని తీసుకునే ఛాన్స్ ఉంది. ఇద్దరిలో తుదిజట్టులో ఆర్‌సీబీ టీమ్ మేనేజ్‌మెంట్ ఎవరికి చోటు కల్పిస్తుందో వేచి చూడాల్సిందే.




## హిట్టర్లు ముగించారు




వన్డేలకు గుడ్‌బై చెప్పిన మ్యాక్స్‌వెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు హెన్రిచ్ క్లాసెన్ రిటైర్మెంట్ మెల్‌బోర్న్: ఇటీవలి కాలంలో తరుచూ గాయాల పాలవుతున్న గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఇకపై వన్డేలలో కొనసాగబోనని ఆ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. వచ్చే ఏడాది భారత్, శ్రీలంకలో జరుగబోయే టీ20 వరల్డ్ కప్‌పై దృష్టిసారించిన మ్యాక్సీ.. వన్డేల నుంచి తప్పుకున్నాడు. సోమవారం అతడు ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. 'ప్రస్తుత పరిస్థితుల్లో 2027 వన్డే ప్రపంచకప్ ఆడతానని నేను అనుకోవట్లేదు. ఈ విషయాన్ని సెలెక్టర్లకు వివరించా. నా స్థానంలో ఇతరులకు అవకాశమిచ్చేందుకు ఇదే సరైన సందర్భమని వాళ్లకు చెప్పా. రాబోయే వరల్డ్‌కప్‌లో జట్టు కూర్పు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. నాలో ఆట మిగిలున్నంత వరకూ ఆడతానని గతంలో చెప్పా. కానీ నా స్వార్థం కోసం కొన్ని సిరీస్‌లు ఆడి ఊరుకోలేను' అని చెప్పాడు. 36 ఏండ్ల మ్యాక్సీ.. 149 వన్డేలలో 33.81 సగటుతో 3,990 పరుగులు చేశాడు. 2023 వన్డే ప్రపంచకప్‌లో అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 91/7 స్కోరు వద్ద ఉండగా అతడు ఆడిన ఇన్నింగ్స్‌ను క్రికెట్ ప్రపంచం ఇప్పట్లో మరిచిపోలేదు. ఆ మ్యాచ్‌లో మ్యాక్సీ.. కాళ్లకు తిమ్మిర్లు వచ్చినా 201 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడమే గాక జట్టును విజయతీరాలకు చేర్చాడు. నా జీవితంలో బాధాకరమైన రోజు: క్లాసెన్ కేప్‌టౌన్: 33 ఏండ్ల క్లాసెన్ దక్షిణాఫ్రికా తరఫున 4 టెస్టులు, 60 వన్డేలు, 58 టీ20లు ఆడి 2,764 పరుగులు చేశాడు. మార్చిలో ముగిసిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన సెమీస్ మ్యాచ్ క్లాసెన్‌కు చివరిది. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి వీరబాదుడు బాదే క్లాసెన్.. 2023 వన్డే వరల్డ్ కప్, 2024 టీ20 ప్రపంచకప్‌లో ఆ జట్టు విజయాల్లో ముఖ్య భూమిక పోషించాడు. క్లాసెన్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడిస్తూ.. ఇది తన జీవితంలో అత్యంత బాధాకరమైన రోజు అని భావోద్వేగానికి గురయ్యాడు.

## టాప్ సీడ్‌కు షాకిచ్చిన యువకెరటం.. క్వార్టర్స్‌లో గాఫ్‌తో పోటీకి సై..!

ప్రతిష్ఠాత్మక ఫ్రెంచ్ ఓపెన్‌లో సంచలనం నమోదైంది. అన్‌సీడెడ్ క్రీడాకారిణి చేతిలో టాప్ సీడ్ జెస్సికా పెగులా మట్టికరిచింది. నిరుడు యూఎస్ ఓపెన్ రన్నరప్ అయిన పెగులా.. మహిళల సింగిల్స్ ప్రీ-క్వార్టర్స్‌లో ఫ్రాన్స్‌కు చెందిన లియోస్ బైసన్ ధాటికి తలవంచింది. తొలి సెట్ కోల్పోయినా సరే ఒత్తిడికి లోనవ్వకుండా ఆడిన 21 ఏళ్ల బైసన్.. వరుస సెట్లలో జోరు చూపించిమ్యాచ్ గెలుచుకుంది. క్వార్టర్ ఫైనల్లో ఆమె అమెరికా టీనేజర్ కొకొ గాఫ్‌ను ఎదుర్కోనుంది. సోమవారం జరిగిన ప్రీ %-% క్వార్టర్స్‌లో బైసన్ ఛాంపియన్ తరహాలో చెలరేగింది. మూడో సీడ్ జెస్సికాకు ముచ్చెమటలు పట్టించిందీ ఫ్రాన్స్ బ్యూటీ. తొలి సెట్‌ను 3-6తో కోల్పోయిన తను.. రెండో సెట్‌లో పుంజుకుంది. పెగులా బలమైన సర్వ్‌లతో విరుచుకుపడినా.. బైసన్ ఆత్మవిశ్వాసం కోల్పోలేదు. పట్టుదలగా ఆడిన తను 6-4తో సెట్ గెలుచుకుంది. నిర్ణయాత్మక మూడో సెట్‌లోనూ అదిరే ప్రదర్శన కనబరిచి 6-4తో విజయం సాధించిందీ యంగ్‌స్టర్. టాప్ సీడ్‌కు షాకిచ్చిన ఆమెకు క్వార్టర్స్‌లో కొకొ గాఫ్ రూపంలో బలమైన ప్రత్యర్థి ఎదురుపడనుంది.



## యశస్వీ, ఈశ్వరన్ హాఫ్ సెంచరీ.. స్వల్ప ఆధిక్యంలో భారత్..!

భారత ఏ జట్టు, ఇంగ్లండ్ లయన్స్ జట్ల మధ్య జరుగుతున్న మొదటి అనధికార టెస్టు ఉత్కంఠగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో లయన్స్‌ను 587 ఆలౌట్ చేసిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(64), కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్(61 నాటౌట్)లు బౌండరీలతో విరుచుకుపడుతూ అర్ధ శతకాలు సాధించారు. టీమిండియా ఆధిక్యాన్ని పెంచుతున్న ఈ ద్వయాన్ని రెహాన్ అహ్మద్ విడదీశాడు. క్రీజులో పాతుకుపోయిన యశస్వీని ఔట్ చేసి ఇంగ్లండ్ లయన్స్‌కు తొలి బ్రేకిచ్చాడు. ధ్రువ్ జురెల్ సహకారంతో మరో భాగస్వామ్యం నిర్మించే పనిలో ఉన్నాడు సారథి అభిమన్యు. ప్రస్తుతానికి భారత్ 104 పరుగుల ఆధిక్యంలో ఉంది. భారత బౌలర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోవడంతో ఇంగ్లండ్ తొలిఇన్నింగ్స్‌లో 587 రన్స్ చేసింది. 30 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలెట్టిన భారత ఏ జట్టుకు ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(64) అభిమన్యు ఈశ్వరన్(61 నాటౌట్)లు అదిరే ఆరంభం ఇచ్చారు. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్‌కు బాటలు వేసిన కెప్టెన్ అభిమన్యు ఇప్పుడు కూడా అదే తరహాలో ధాటిగా ఆడుతున్నాడు. యశస్వీతో కలిసి తొలి వికెట్‌కు 123 రన్స్ చేసిన అతడు.. జట్టుకు భారీ స్కోర్ అందించే బాధ్యత తీసుకున్నాడు. ముగ్గురి శతకాలతో..ఐదు టెస్టుల సిరీస్ సన్నద్ధతలో ఉన్న భారత క్రికెటర్లు మొదటి అనధికార టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో చెలరేగి ఆడారు. కరుణ్ నాయర్ (204) ద్విశతకంతో కదంతొక్కగా.. సర్ఫరాజ్ ఖాన్(92), ధ్రువ్ జురెల్(94)లు వీరకొట్టుడు కొట్టారు. టెయిలెండర్స్ సైతం బ్యాట్ ఝులిపించడంతో టీమిండియా 557 పరుగులు చేసింది.



## వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలో అందుబాటులోకి సూపర్ ఫీచర్..!ద

ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా వినియోగిస్తున్న యాప్‌లో వాట్సాప్ ఒకటి. కోట్లాది మంది యూజర్లను దృష్టిలో పెట్టుకొని మెటా యాజమాన్యంలోని కంపెనీ ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్స్‌ని పరిచయం చేస్తూ వస్తున్నది. తాజాగా సరికొత్తగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) ఫీచర్‌ను పరీక్షిస్తున్నది. దాని సహాయంతో యూజర్లు సొంతంగా కస్టమ్ ఏఐ చాట్‌బాట్‌ను సృష్టించుకోవచ్చు. ప్రస్తుతం ఈ ఫీచర్ బీటా టెస్టర్ల కోసం విడుదల చేయగా.. త్వరలోనే మిగతా యూజర్లు అందరికీ అందుబాటులోకి తీసుకురానున్నది. మెసెంజర్‌లో అందుబాటులో సంభాషించుకునే వీలు సైతం ఉన్నట్లు సమాచారం. వేదిక ప్రకారం.. మెటా ఇప్పుడు ఏఐ స్టూడియో ఆధారిత చాట్‌బాట్ క్రియేషన్ ఫీచర్‌ను వాట్సాప్‌కు జోడిస్తున్నది. ఈ ఫీచర్ ప్లే స్టోర్‌లో ఆండ్రాయిడ్ వెర్షన్ 2.25.18.4 వాట్సాప్ బీటాలో కనిపించింది. ఈ అప్‌డేట్‌లో కొందరు యూజర్లు కోసం 'క్రియేట్ ఎన్ ఏఐ' అనే ఫీచర్ కనిపించింది. ఈ ఫీచర్లో యూజర్లు కొత్త ఏఐ స్టూడియో ట్యాబ్ ఉంటుంది. ఇందులో ముందు రెడీగా ఉన్న చాట్‌బాట్‌లు అందుబాటులో ఉంటాయి. దాంతో ఒకరితో ఒకరు మాట్లాడుకోవచ్చు. లేదంటే కస్టమ్ ఏఐ చాట్‌బాట్‌ను సైతం తయారు చేసుకోవచ్చు.

బుధవారం,
జూన్ 04, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# క్షమాపణలు చెప్పేందుకు నిరాకరించిన కమల్ హసన్ కర్నాటకలో 'థగ్‌లైఫ్' రిలీజ్ వాయిదా..!

కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలను కమల్ మరోసారి సమర్థించుకున్నారు. తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ సీనియర్ నటుడు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో థగ్‌లైఫ్ సినిమా ప్రదర్శనను నిషేధించడాన్ని సవాల్ చేస్తూ కర్నాటక హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కమల్ వ్యాఖ్యలపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణలు చెప్పాలని సూచించింది. అయితే, కమల్ క్షమాపణలు చెప్పేందుకు నిరాకరించారు. సినిమా ప్రదర్శనను కర్నాటకలో నిలిపివేయడానికి అంగీకరించారు. తనకు ఎలాంటి దురుద్దేశం లేదని పేర్కొంటూ క్షమాపణలు చెప్పనంటూ హైకోర్టుకు తెలిపారు. తాను క్షమాపణలు చెప్పేంత తప్పు చేయలేదన్నారు. ఫిల్మ్ చాంబర్‌తో చర్చలు జరిపేందుకు ప్రతిపాదించారు. థగ్‌లైఫ్ మూవీ జూన్ 5న విడుదల కానున్నది. థగ్‌లైఫ్ ఆడియో విడుదల సందర్భంగా కమల్ హసన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే.




తమిళ భాష నుంచి కన్నడ భాష పుట్టిందని చేసిన వ్యాఖ్యలపై కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో థగ్‌లైఫ్ మూవీని ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిషేధించింది. ఈ క్రమంలో విశ్వనటుడు కర్నాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం కర్ణాటక ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని హైకోర్టు సూచించింది. నటుడి తరఫున సీనియర్ న్యాయవాది చిన్నప్ప వాదనలు వినిపించారు. అయితే, వ్యాఖ్యలపై కమల్ సమాధానాన్ని కోర్టుకు సమర్పించగా.. పరిశీలించిన కోర్టు క్షమాపణలు లేవని వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా కోర్టు 'మీరు కమల్ హాసన్.. ఇంకా ఎవరైనా కావొచ్చు. మీరు ప్రజల మనోభావాలను దెబ్బతీయలేరు. ఈ దేశ విభజన భాషాపరంగా ఉంది. ఒక ప్రజాప్రతినిధి అలాంటి ప్రకటనలు చేయకూడదు. కర్నాటక ప్రజలు క్షమాపణ మాత్రమే అడిగారు. ఇప్పుడు మీరు రక్షణ కోరుతూ ఇక్కడికి వచ్చారు. మీరేం చరిత్రకారులు లేదంటే భాషావేత్త కాదు. అలాంటి వ్యాఖ్యలు చేసేందుకు మీకేం నైపుణ్యం లేదు. ఏ ఆధారాలతో ఆ వ్యాఖ్యలు చేశారు..? కన్నడ ప్రజలు మిమ్మల్ని ఏమి అడిగారు..? కేవలం క్షమాపణలే కదా. ఈ వ్యవహారంలో క్షమాపణ చెబితే సమస్య మొత్తం పరిష్కారం అవుతుంది' అంటూ న్యాయమూర్తి నాగప్రసన్న వ్యాఖ్యానించారు

## చంద్రబాబుతో భేటి అయిన అక్కినేని నాగార్జున.. కారణం ఏంటో తెలుసా?


అక్కినేని అఖిల్ పెళ్లి పీటలు ఎక్కే సమయం ఆసన్నమైంది. జూన్ 6న అఖిల్ ఏడడుగులు వేయబోతున్నట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో నాగార్జున తన కుమారుడి వివాహానికి పలువురు సెలబ్రిటీలని ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. ఇటీవల రేవంత్ రెడ్డిని కలిసి తన కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానించిన నాగార్జున తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని కలిసారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి తన చిన్న కొడుకు అఖిల్ వివాహానికి రావాల్సిందిగా చంద్రబాబును స్వయంగా ఆహ్వానించి వివాహ పత్రిక అందజేశారు. ఇందుకు సంబంధించిన పిక్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని కూడా నాగార్జున ఆహ్వానించనున్నట్టు తెలుస్తుంది. గతేడాది నవంబర్ నెలలో అక్కినేని అఖిల్, జైనబ్ రవ్జీ అనే అమ్మాయితో నిశ్చితార్థం జరగగా, ఆ విషయాన్ని నాగార్జున తన సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. ఇక పెళ్లి ఎప్పుడు జరుగుతుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో వారి వివాహం జూన్ 6న హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోలోనే



జరగనున్నట్లు సమాచారం. గతేడాది హీరో నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల వివాహం సైతం అదే స్టూడియోలో జరిగిన విషయం విదితమే. గతంలో అఖిల్.. శ్రియా భూపాల్ అనే యువతితో నిశ్చితార్థం జరుపుకున్నాడు. కాని పలు కారణాల వలన వారి బంధం పెళ్లి పీటల వరకు వెళ్లలేదు. ఇక కొన్నాళ్లుగా సింగిల్‌గా ఉన్న అఖిల్ జైనబ్ రవ్జీ అనే అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. కొంతకాలంగా ప్రేమలో ఉన్న వీరిద్దరు ఇప్పుడు పెద్దల సమక్షంలో పెళ్లి పీటలు ఎక్కనున్నారు. జైనబ్ ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్జీ కుమార్తె. ఇక అక్కినేని అఖిల్ కొన్నాళ్లుగా మంచి హిట్ కోసం ఎదురు చూస్తున్నారు. లెనిన్ చిత్రంతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ చిత్రాన్ని కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. మూవీపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## మీరేమైనా చరిత్రకారులా..? క్షమాపణ చెబితే సరిపోయేది కదా..
# కమల్ హాసన్‌పై కర్ణాటక హైకోర్టు ఆగ్రహం

తమిళ స్టార్ కమల్ హాసన్ వివాదంలో చిక్కుకున్నారు. తమిళం నుంచి కన్నడ భాషపుట్టిందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. కమల్ వ్యాఖ్యలపై కర్ణాటక హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వాక్ స్వాతంత్ర్య హక్కును ప్రజల మనోభావాలను దెబ్బతీసేందుకు ఉపయోగించొద్దంటూ హెచ్చరించింది. ఈ వివాదం నేపథ్యంలో కమల్ హాసన్ తాజా చిత్రం 'థగ్‌లైఫ్' ప్రదర్శనను నిషేధిస్తున్నట్లు ది కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై కమల్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తన రాబోయే చిత్రం థగ్ లైఫ్‌ను రాష్ట్రంలో విడుదల చేసి ప్రదర్శించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ



హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఇవాళ విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కమల్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'క్షమాపణలు చెప్పకుండా కోర్టుకు వచ్చారా..?' అంటూ తీవ్రంగా మండిపడింది. 'మీరు కమల్ హాసన్ కావొచ్చు.. ఎంత పెద్ద నటుడైనా కావొచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు మీకు లేదు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. నీరు, భూమి, భాష.. ఇవి ప్రజలకు ముఖ్యమైనవి. ఈ దేశ విభజన భాషా ప్రాతిపదికన జరిగింది. ఏ భాష మరొక భాష నుంచి పుట్టదు. మీ వ్యాఖ్యలతో కర్ణాటక ప్రజల మనోభావాలను దెబ్బతీశారు. మీరేమైనా చరిత్రకారులా? లేక భాషావేత్తనా..? ఏ ఆధారాలతో ఆ వ్యాఖ్యలు చేశారు..? కన్నడ ప్రజలు మిమ్మల్ని ఏమి అడిగారు..? కేవలం క్షమాపణలే కద. ఈ వ్యవహారంలో ఒక్క క్షమాపణ చెబితే సమస్య మొత్తం పరిష్కారం అవుతుంది' అని న్యాయమూర్తి నాగప్రసన్న వ్యాఖ్యానించారు.

# ఎట్టకేలకి ప్రభాస్ రాజా సాబ్ రిలీజ్ డేట్ ఫిక్స్.. థియేటర్స్‌లోకి ఎప్పుడు రానుంది అంటే..!


యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నుండి దాదాపు అరడజను చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీగా ఉన్నాయి. వాటిలో మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది రాజా సాబ్ చిత్రం ఒకటి. మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సమయంలో డిసెంబర్ 5 థియేటర్లకు రాబోతోందని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. వాస్తవానికి ముందు డిసెంబర్ 12 అనే ప్రచారం జోరుగా జరిగాయి. కాని పుష్ప 2 ది రూల్ తేదీని తీసుకుని తెలివైన ఎత్తుగడ వేశారు. బ్లాక్ బస్టర్ టాక్ వస్తే సంక్రాంతి వరకు ఈ సినిమా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. లాంగ్ రన్‌లో 1500 కోట్లను దాటించవచ్చని ఈ ప్లాన్ వేసినట్టు తెలుస్తుంది. రాజా సాబ్ మూవీలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ లు కథానాయికలుగా నటిస్తున్నారు. అప్పుడెప్పుడో ఈ చిత్రం నుంచి ప్రభాస్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయగా దీనికి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్ర టీజర్, విడుదల తేదీని కూడా ప్రకటించారు. టీజర్‌ను జూన్ 16న ఉదయం 10 గంటల 52 నిమిషాలకు విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది.




ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం అనివార్య కారణాల వలన షూటింగ్ ఆలస్యం అవుతూ వచ్చింది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నుండి దాదాపు అరడజను చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీగా ఉన్నాయి. వాటిలో మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది రాజా సాబ్ చిత్రం ఒకటి. మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సమయంలో డిసెంబర్ 5 థియేటర్లకు రాబోతోందని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది ఇంకా చివరి దశ షూటింగ్‌లోనే ఉండిపోయింది. ఫ్యాన్స్ సినిమాకి సంబంధించిన అప్‌డేట్ ఇవ్వండి అంటూ పదే పదే ఒత్తిడి తేవడంతో మేకర్స్ ఎట్టకేలకు ఈ మూవీ నుంచి అప్డేట్ ఇచ్చారు. సినిమా విడుదల తేదీతో పాటు టీజర్ రిలీజ్ డేట్ కూడా అనౌన్స్ చేశారు. దీంతో ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. ఇక ఈ చిత్రంలో సంజయ్ దత్, మురళి శర్మ, అనుపమ్ ఖేర్, రిద్ధి కుమార్ లు కీలక పాత్రలను పోషిస్తున్నారు. హార్రర్ కామెడీ జోనర్‌లో ఈ చిత్రం రూపుదిద్దుకుండగా తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. తాజాగా రిలీజ్ చేసిన అప్డేట్ న్యూస్‌ను సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోకి తీసుకు వచ్చి హంగామా సృష్టిస్తున్నారు

# మీ జర్నీలో నేను భాగమైనందుకు ఆనందంగా ఉంది చిరంజీవి ఎమోషనల్ ట్వీట్

ఎ మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్ బేస్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో ఉన్న చాలా మంది టెక్నీషియన్స్ చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ఇండస్ట్రీకి వచ్చిన వారే. చాలా మంది దర్శకులు కూడా ఆయన ప్రేరణతోనే వచ్చి ఇప్పుడు టాలీవుడ్ టాప్ డైరెక్టర్స్‌గా ఎదిగారు. అలాంటి వారిలో డైరెక్టర్ శేఖర్ కమ్ముల ఒకరు. కుటుంబ కథలను హృద్యంగా తెరకెక్కించి ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతుంటారు శేఖర్ కమ్ముల. ఈ టాలెంటడ్ దర్శకుడు ప్రస్తుతం ధనుష్ తో కలిసి కుబేర అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమా నుండి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్, వీడియో గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే శేఖర్ కమ్ముల ఇండస్ట్రీకి వచ్చి 25 ఏళ్లు పూర్తైన సందర్భంగా మెగాస్టార్ చిరంజీవిని కలిసారు. ఆ సందర్భంగా కొన్ని స్పెషల్ మూమెంట్స్ షేర్ చేసుకున్నారు. కొన్ని జనరేషన్స్ ని ఇన్స్పైర్ చేసిన చిరంజీవి గారి దగ్గర 25 ఇయర్స్ యానివర్సరీ సెలబ్రేట్ చేసుకోవాలనుకున్నాను అని చెప్పి మెగాస్టార్ ని కలిసిన ఫోటోలను తన



సోషల్ మీడియాలో షేర్ చేసారు శేఖర్ కమ్ముల. అయితే తాజాగా చిరంజీవి శేఖర్ కమ్ములకు స్పెషల్ పెన్ గిఫ్ట్ ఇచ్చి ఆయనతో కలిసి దిగిన ఫోటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. మై డియర్ శేఖర్.. మీలాంటి ఒక అభిమాని వుండటం నాకూ అంతే ఆనందకరం. మీ ప్రస్థానానికి స్ఫూర్తి ఇచ్చానని తెలిసి మరింత సంతోషించాను. మీ 25 ఏళ్ళ జర్నీలో ఆ విధంగా నేనూ ఒక భాగమైనందుకు గర్వంగా ఉంది. సున్నితమైన వినోదంతో పాటు, ఒక సోషల్ కామెంట్ ని జత చేసి ఆలోచనాత్మకంగా తీసే మీ సినిమాలంటే నాకు ఎంతో ఇష్టం. ఫిలిం మేకింగ్ లో మీ కంటూ ఒక ప్రత్యేక శైలిని క్రియేట్ చేసుకున్న మీరు ఇలాగే మరో 25 ఏళ్ళు మరెన్నో జనరంజకమైన సినిమాలు వ్రాస్తూ, తీస్తూ, మరెన్నో ఉన్నత శిఖరాల్ని అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ఆశీర్వదిస్తున్నాను. ఒక మైల్ స్టోన్ ని చేరుకున్నందుకు అభినందనలు. ఇంకో 25 ఏళ్ళు కూడా ఇలాగే ముందుకువెళ్లాలి అని రాసుకొచ్చారు.

# అంచనాలు పెంచిన రానా నాయుడు సీజన్ 2 ట్రైలర్ తొలి సీజన్‌ని మించి..

దగ్గుబాటి వెంకటేష్, రానా ప్రధాన పాత్రలలో రూపొందిన వెబ్ సిరీస్ రానా నాయుడు ఎంత పెద్ద సక్సెస్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు రానా నాయుడు సీజన్ 2 కోసం ఫ్యాన్స్ అందరు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో రానా నాయుడు సీజన్ 2కి సంబంధించిన ట్రైలర్ విడుదలైంది. ఇందులో వినోదం, థ్రిల్లింగ్ అంశాలు అంచనాలని పెంచేశాయి. 'రానా నాయుడు సీజన్ 2'లో నాగ నాయుడుగా వెంకటేష్ దగ్గుబాటి సందడి చేయనున్నారు. వెంకటేష్, నాగ నాయుడుకి చాలా తేడా ఉంటుంది. నాగ నాయుడు స్వార్థపరుడు, నియమాలను ఉల్లంఘిస్తుంటాడు. కానీ నిజ జీవితంలో వెంకటేష్ మాత్రం ఇలాంటి వాటన్నంటికీ దూరంగా ఉంటారు. రానా నాయుడు సీజన్ 2 మొత్తం యాక్షన్, డ్రామాతో నిండి ఉంటుంది. నాగ నాయుడు 2.0 పూర్తి స్థాయి ధమాకాను సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాడు. రానా నాయుడు సీజన్ 2 జూన్ 13 నుండి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న నేపథ్యంలో కొద్ది సేపటి క్రితం ట్రైలర్ విడుదల




సుందర్ ఆరోన్, లోకోమోటివ్ గ్లోబల్ మీడియా నిర్మిస్తుంది. అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి కర్బంద, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినోమోరియా తదతరులు ఇందులో కీలక పాత్రలు పోషించారు. రియల్ లైఫ్ లో బాబాయి అబ్బాయిలైన వెంకటేష్, రానాలు తొలిసారి 'కృష్ణం వందే జగద్గురుం' సినిమాలో ఓ

చేశారు. తొలి పార్ట్‌లో కాస్త బోల్డ్ కంటెంట్ ఉందని విమర్శలు వచ్చిన నేపథ్యంలో సీక్వెల్‌లో కాస్త దానిని తగ్గించారు. ఇది అమెరికన్ క్రైమ్ డ్రామా సిరీస్ రే డోనోవన్ ఆధారంగా రూపొందించబడింది. గత ఏడాది విడుదలైన రానా నాయుడు సిరీస్‌కి సీక్వెల్‌గా దీనిని రూపొందించారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషలలో ఇది విడుదల కానుంది. ఈ క్రేజీ సిరీస్‌ని కరణ్ అన్షుమాన్, సుపర్ణ్ వర్మ, అభయ్ చోప్రా తెరకెక్కిస్తుండగా, పాటలో కలిసి ఆడిపాడారు. ఆ తర్వాత సినిమా కోసం కాకుండా.. 'రానా నాయుడు' వెబ్ సిరీస్ లో ఈ బాబాయి అబ్బాయిలు తండ్రి తనయులుగా నటించి దగ్గుబాటి అభిమానులను అలరించారు. ఈ సారి రెండో సీజన్ అంతకు మించి ప్రేక్షకులకు అలరించేందుకు రెడీ అవుతుండగా, ఇందులో తమ నటనతో ప్రేక్షకులని మంత్ర ముగ్ధులు చేయబోతున్నారు.

# పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి శుభవార్త..
## ఉస్తాద్ భగత్ సింగ్ ఎప్పుడు సెట్స్ పైకి వెళ్లనుందంటే..!


పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి టాలీవుడ్‌లో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన సినిమాల కోసం అభిమానులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తుంటారు. అయితే రాజకీయాల వలన పవన్ కళ్యాణ్ సినిమాలు కాస్త తగ్గించాడు. దాదాపు రెండేళ్ల క్రితం మేనల్లుడు సాయి దుర్గా తేజ్ తో కలిసి 'బ్రో' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. జూలై 28, 2023లో ఈ విడుదల అయ్యింది. ఆ తరువాత మళ్ళీ స్క్రీన్ మీద కనిపించలేదు పవన్. అయితే 'హరి హర వీరమల్లు'తో ఈ నెల 12న థియేటర్లలోకి రానున్నారు. మరోవైపు తాను కమిట్ అయిన ఓజీ చిత్ర షూటింగ్ కూడా శరవేగంగా జరిగేలా ప్లాన్స్ చేసుకున్నారు పవన్ ఇప్పటికే ఓజీ చిత్ర రిలీజ్ డేట్ కూడా ప్రకటించారు. సెప్టెంబర్ 25న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుందని ఇటీవలే పోస్టర్ ద్వారా తెలియజేశారు. ఇక పవన్ కమిటైన మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా గమనిస్తూ వస్తున్నారు. ఎట్టకేలకి దీనిపై హరీష్ శంకర్ క్లారిటీ ఇచ్చారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ దర్శకుడు హరీశ్ శంకర్ మంగళవారం ఉదయం విఐపి విరామం సమయంలో దర్శించుకున్నారు. స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద




పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మీడియాతో హరీశ్ శంకర్ మాట్లాడుత జూన్ రెండవ వారంలో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని తెలియజేశారు. సినిమా షూటింగ్ ప్రారంభానికి ముందు స్వామివారి ఆశీస్సులు కోసం తిరుమలకు వచ్చామని హరీష్ తెలియజేయడంతో పవన్ అభిమానుల ఆనందానికి అవధులు లేవు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఒక స్పెషల్ అప్డేట్ ఉంటుందని నిర్మాత రవిశంకర్ ఇటీవల వివరణ ఇచ్చిన విషయం విదితమే.

# ఒకరికి సమాధానం చెప్పాల్సిన పని లేదు.. ట్రోలర్స్‌కి గట్టిగా బదులిచ్చిన నయనతార

లేడి సూపర్ స్టార్ నయనతార ఇద్దరు పిల్లలకి తల్లైన కూడా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడుపుతుంది. ప్రస్తుతం ఆమె ఖాతాలో అరడజనుకి పైగా చిత్రాలు ఉన్నాయి. తెలుగు, సినిమాలు చేస్తుంది. సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా అందరి హీరోలతో కలిసి పని చేస్తుంది. ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తుంది. ఈ మూవీని అనీల్ రావిపూడి తెరకెక్కిస్తున్నాడు. అయితే సాధారణంగా నయనతార ప్రమోషన్ కార్యక్రమాలకి చాలా దూరంగా ఉంటుంది. కాని చిరు సినిమాకి ముందు నుండే ప్రమోషన్స్ మొదలు పెట్టింది.



నెట్టింట తెగ వైరల్ అయింది. సాధారణంగా ఎంత పెద్ద హీరో సినిమా అయిన సరే నయనతార పెద్దగా ప్రమోషన్ కార్యక్రమాలలో పాల్గొనదు. వారికి ముందుగానే హింట్ ఇచ్చేస్తుంది. తమిళ సినిమా ప్రమోషన్స్‌లో నయనతార గట్టిగా బదులు ఇచ్చింది. అనవసర విషయాలకి టైమ్ వేస్ట్ చేసుకోవడం నాకు ఈ విషయంలో ఒకరికి సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు అని తనదైన స్టైల్‌లో రిప్లయ్ ఇచ్చింది లేడీ సూపర్‌స్టార్. గతంలో మెగాస్టార్ చిరంజీవితో నయనతార రెండు సినిమాలు చేయగా.. అనిల్ రావిపూడి డైరెక్షన్లో మూడోసారి నటిస్తోంది. ఈ సినిమా హిట్ అయితే నయనతారకి టాలీవుడ్‌లో తిరుగు ఉండదు అని చెప్పాలి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com